




మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 114 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 24 ఏప్రిల్ 2025 | వెల : 2-00




## పహల్గాం దాడికి దీటుగా బదులిస్తాం

- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- 'పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల పిరికిపంద చర్యతో అమాయకులు ప్రాణాలను కోల్పోయారు
- ఈ దుర్ఘటన నన్ను కలచివేసింది
- మృతుల కుటుంబాలకు నా సంతాపం తెలియజేస్తున్నాను.

## ఆ కిరాతకులను
# వదిలిపెట్టను

- భూగర్భంలో దాక్కున్నా పట్టుకుని శిక్షిస్తాం..
- హత్యా రాజకీయాలను సహించేది లేదు
- టీడీపీ నేత వీరయ్య హత్య కలచివేసింది
- మృతుడి స్వగ్రామంలో చంద్రబాబు నివాళి
- ప్రకాశం జిల్లా అమ్మనబ్రోలులో పర్యటన..
- అండగా ఉంటామని కుటుంబానికి భరోసా
- అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రులు, నేతలు..
- అన్ని కోణాల్లో ముమ్మరంగా కేసు దర్యాప్తు
- పోలీసుల అదుపులో వైసీపీ రౌడీషీటర్..
- పొన్నూరులో మరో ముగ్గురు



స్వర్ణసాగరం ఒంగోలు

గత వైసీపీ ప్రభుత్వంలో హత్యా రాజకీయాలతో రాష్ట్రం వణికిపోయిందని, తమ ప్రభుత్వంలో ఆ తరహా చర్యలను సహించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. ప్రకాశం జిల్లాకు చెందిన టీడీపీ నాయకుడు, నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరిని కిరాతకంగా హత్య చేసిన వారిని వదిలిపెట్టబోమని, హంతకులు భూమిలో దాక్కున్నా పట్టుకుని శిక్షించి తీరుతామని అన్నారు. మంగళవారం రాత్రి ఒంగోలులో జరిగిన వీరయ్య చౌదరి దారుణ హత్యోదంతంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వీరయ్య స్వగ్రామమైన అమ్మనబ్రోలుకు బుధవారం చంద్రబాబు వెళ్లి, ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు. మృతుడి భార్య, కుమారుడు, ఇతర కుటుంబసభ్యులను పరామర్శించి, ఓదార్చారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. హత్యకు సంబంధించిన విషయాలను పోలీస్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్‌తో పాటు జిల్లాకు చెందిన ముఖ్య నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ కోసం వీరయ్యచౌదరి అహర్నిశలు పనిచేశారన్నారు. గత ఎన్నికలలో సంతనూతలపాడు, చీరాల నియోజకవర్గాలలో టీడీపీ గెలుపునకు విశేష కృషిచేసిన వీరయ్య హత్యకు గురికావడం కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనను హత్య చేసిన తీరు చూస్తుంటే రాష్ట్రంలో ఇలాంటి క్రూరులు ఉన్నారా అని బాధ వేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇలాంటి హత్యా రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. - మిగతా3లో



## ఉగ్రదాడిపై భారత్‌కు అమెరికా పూర్తి మద్దతు

- పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధాని మోదీకి అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ ఫోన్ కాల్
- దాడిని తీవ్రంగా ఖండించి, మృతులకు సంతాపం తెలిపిన వాన్స్
- ఉగ్రవాదంపై ఉమ్మడి పోరులో భారత్‌కు అన్ని విధాల సహాయం చేస్తామని అమెరికా హామీ
- అంతకుముందే మోదీతో ఫోన్లో మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్
- దాడి సూత్రధారులను కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేసిన ప్రధాని మోదీ

## ఏపీ టెన్త్ ఫలితాలు..
## బాలికలదే పైచేయి

**93.90 శాతంతో అగ్రస్థానంలో మన్యం జిల్లా**

**చివరి స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా**



స్వర్ణసాగరం అమరావతి

ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 81.14 శాతం ఉత్తీర్ణత నమోదైంది. పరీక్షలకు మొత్తం 6,14,459 మంది విద్యార్థులు హాజరుకాగా.. వీరిలో 4,98,585 మంది పాసైనట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఫలితాల్లో - మిగతా3లో



## జమ్ముకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

- ఇద్దరు ఉగ్రవాదులు హతం
- భారత సరిహద్దుల నుంచి చొరబాటుకు యత్నిస్తున్న ఇద్దరు ఉగ్రవాదులు
- ఉగ్రవాదుల నుంచి భారీ స్థాయిలో మందుగుండు సామగ్రి, ఇతర ఆయుధాలు స్వాధీనం

## కూటమి పాలనలో స్కీమ్‌లు కాదు..
## స్కామ్‌లు పెరిగాయి

**రాజమండ్రిలో అవినీతి జరగకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నాను**

**బెల్ట్ షాపులు, మద్యం దుకాణాల వద్ద అనధికార పర్మిట్ రూములు విషయంలో కచ్చితంగా ఆందోళన చేస్తాం**

**రాజమండ్రిలో మెజారిటీ రావడానికి నీ గొప్పతనం నీ కుటుంబం గొప్పతనం కాదు.**

స్వర్ణసాగరం తూర్పుగోదావరి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు మాజీ ఎంపీ మార్గాని భరత్. కూటమి ప్రభుత్వంలో స్కీములు అమలు చేయడం లేదను కానీ స్కాములు చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు చెప్పారు కదా అని అధికారులు ఆలోచిం చకుండా అరెస్టులకు పాల్పడితే కచ్చితంగా భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వైఎస్సార్ సీపీ మాజీ ఎంపీ - మిగతా3లో





## 6 గంటల్లో 3,300 మంది

- కశ్మీర్‌ను వీడుతున్న పర్యటకులు
- "ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్ నుంచి పర్యటకుల సురక్షిత ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశాం
- విమానాశ్రయంలో రద్దీ దృష్ట్యా ప్రత్యేక సదుపాయాలు కల్పించాం
- ప్రయాణికుల సౌకర్యం కోసం అదనపు విమానాలు అందుబాటులో ఉంచాం
- టికెట్ ధరలు పెంచొద్దని విమానయాన సంస్థలను ఆదేశించాం.
- కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

## టెన్త్‌లో పూలే గురుకుల
# విద్యార్థుల హవా

- 95 శాతం ఉత్తీర్ణతతో టాప్ లేపిన బీసీ విద్యార్థులు
- 29 స్కూళ్లో 100 శాతం ఫలితాలు
- ఈ విజయం సీఎం చంద్రబాబుదే
- బీసీ విద్యార్థుల ఫలితాలపై మంత్రి సవిత హర్షం



స్వర్ణసాగరం అమరావతి

పదో తరగతి పరీక్షల్లోనూ మహాత్మా జ్యోతిరావు పూలే(ఎంజేపీ) బీసీ గురుకుల విద్యార్థులు టాప్ లేపారు. బుధవారం విడుదలైన టెన్త్ పరీక్షల్లో ఎంజేపీ బీసీ స్కూల్ విద్యార్థులు 95 శాతం మేర ఉత్తీర్ణతీ సాధించారు. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్షల్లోనూ ఎంజేపీ విద్యార్థులు ప్రభంజనం సష్టించిన విషయం విధితమే. ఎంజేపీ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రస్థాయి ఉత్తీర్ణత కంటే అధికంగా ఎంజేపీ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం అధికంగా ఉండడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాలను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా విడుదల చేశారు. రాష్ట్ర స్థాయి ఫలితాల్లో 81.14 శాతం మేర ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఫలితాల్లో బీసీ వెల్ఫేర్ కు చెందిన ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 ఎంజేపీ స్కూళ్లకు చెందిన 5,788 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 95 శాతం మంది పాసయ్యారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కు చెందిన 11,819 - మిగతా3లో



## ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు

- ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోం
- బాధితుల ఆవేదనను ప్రతీ భారతీయుడు అనుభవిస్తున్నాడు అని ట్వీట్
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- కాల్పులు జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన అమిత్ షా

# పహల్గాం దాడికి దీటుగా బదులిస్తాం



**ఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడుల వెనుక ఎవరు ఉన్నా వదిలిపెట్టబోమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరికలు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రదాడిపై రాజ్‌నాథ్ సింగ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. 'పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల పిరికిపంద చర్యతో అమాయకులు ప్రాణాలను కోల్పోయారు. ఈ దుర్ఘటన నన్ను కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా సంతాపం తెలియజేస్తున్నాను. ఉగ్రవాదంపై దేశం సంకల్పాన్ని పునరావృతం చేయాలనుకుంటున్నాను. భారత్‌ను ఎవరూ భయపెట్టలేరు. ప్రభుత్వం అవసరమైన ప్రతి చర్య తీసుకుంటుందని దేశ ప్రజలకు నేను హామీ ఇస్తున్నాను. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని మాత్రమే కాదు, తెరవెనుక ఉన్న ఎంతటివారినైనా ఉపేక్షించబోం. ప్రతీకారం తీర్చుకుంటాం' అని హెచ్చరించారు.

**ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా.. వారి వెనుక ఎవరున్నా**

ఉగ్రవాద దాడి తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా పరిస్థితిని సమీక్షించేందుకు త్రివిధ దళాదిపతులతో రాజ్‌నాథ్ సింగ్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. దాదాపు రెండున్నర గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి, ఎయిర్ చీఫ్ మార్షల్ ఎకె సింగ్ పాల్గొన్నారు. ఈ సమావేశం తర్వాతే పహల్గాంలో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా.. వారి వెనుక ఎవరున్నా విడిచి పెట్టమంటూ ఘాటుగా స్పందించారు.

**సాయంత్రం కేంద్ర కేబినెట్ సమావేశం**

రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలతో కశ్మీర్, పీవోకేలో ఉగ్రవాదుల ఏరివేతకు కేంద్రం ఆపరేషన్? చేపట్టేందుకు సిద్ధమైందంటూ పలు జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. అందుకు ఊతం ఇచ్చేలా ప్రధాని మోదీ,రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లు వరుస సమావేశాలు నిర్వహించారు. హోం మంత్రి అమిత్ షా జమ్మూకశ్మీర్‌లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఇప్పటికే కశ్మీర్ పరిస్థితులను జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రధాని మోదీకి వివరించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో త్రివిధ దళాధిపతులతో సమావేశమయ్యారు. కేంద్రం ఆదేశాల అమలుకు త్రివిధ దళాధిపతులు సిద్ధమనే సంకేతాలిచ్చారు. పహల్గాం ఉగ్రదాడి ప్రధానాంశంగా సాయంత్రం కేంద్ర కేబినెట్ సమావేశం జరగనుంది. సమావేశం అనంతరం కీలక నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

# ఉగ్రదాడిపై భారత్‌కు అమెరికా పూర్తి మద్దతు

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని అమెరికా తీవ్రంగా ఖండించింది. భారత పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ బుధవారం మధ్యాహ్నం ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. ఈ హేయమైన దాడి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన వాన్స్, ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి అమెరికా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రస్తుతం ఆగ్రాలో ఉన్న వాన్స్.. ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడుతూ, పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో భారత ప్రజలకు అమెరికా అండగా నిలుస్తుందని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదంపై ఉమ్మడి పోరులో అవసరమైన పూర్తి సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు వాన్స్‌ల మద్దతు, సంఘీభావ సందేశాలకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపినట్లు విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతకుముందు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ప్రధాని మోదీకి ఫోన్ చేసి పహల్గామ్ దాడిపై సంతాపం తెలిపారు. అమాయక ప్రజల ప్రాణాలు తీసిన ఈ దాడిని తీవ్రంగా ఖండించిన ట్రంప్, సూత్రధారులను చట్టం ముందు నిలబెట్టడంలో భారత్‌కు పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదంపై పోరులో భారత్, అమెరికా కలిసి నిలుస్తాయని ఉద్ఘాటించారు. ఈ పిరికిపంద చర్యకు పాల్పడిన వారిని, దాని వెనుక ఉన్న శక్తులను కఠినంగా శిక్షించడానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడికి స్పష్టం చేసినట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

**జేడీ వాన్స్ టూర్ సందర్భంగా కశ్మీర్‌లో ఉగ్రదాడి.. గుర్తుచేసిన బిల్ క్లింటన్ సందర్శన**





అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్‌లో పర్యటిస్తున్న సందర్భంగా జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడి జరిగింది. అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్ సమీపంలోని బైసరన్ వ్యాలీలో మంగళవారం ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపారు. 26 మంది మరణించగా 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఉగ్రదాడి దేశవ్యాప్తంగా కలకలం రేపింది. కాగా, అమెరికా అగ్ర నేత భారత్‌ను సందర్శించిన సందర్భంగా ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడటం ఇది రెండోసారి. 2000 మార్చిలో నాటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మార్చి 20న అనంత్‌నాగ్ జిల్లాలోని చిట్టిసింగ్‌పోరా అనే మారుమూల గ్రామాన్ని ఉగ్రవాదులు చుట్టుముట్టారు. రాత్రి 7.20 గంటల సమయంలో ఇండియన్ ఆర్మీ యూనిఫారం ధరించిన టెర్రరిస్టులు సిక్కులు ప్రధానంగా నివసించే ఈ గ్రామంలోకి ప్రవేశించారు. ఆపిల్ తోటలు, పొలాల్లో నుంచి నిశ్శబ్దంగా చేరుకున్నారు. మరోవైపు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్థులు కొవ్వొత్తులు, లాంతర్లు వెలిగించారు. నాటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత తొలి పర్యటన గురించిన వార్తలను రేడియోలో వింటున్నారు. కొందరు స్థానిక గురుద్వారాల్లో సాయంత్రం ప్రార్థనల తర్వాత తమ ఇళ్లకు చేరుకున్నారు. కాగా, సిక్కు ప్రజలు ఎవరి పనుల్లో వారు బిజీగా ఉండగా ఉగ్రవాదులు చెలరేగిపోయారు. గుంపులుగా విడిపోయి ప్రార్థనా స్థలాలు, షాపులు, ఇళ్ల వద్ద ఉన్న సిక్కు పురుషులను చుట్టుముట్టారు. 37 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిని ఒకచోట చేర్చి అతి సమీపం నుంచి కాల్చి చంపారు. 35 మంది సిక్కులు అక్కడికక్కడే మరణించగా ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. జమ్మూకశ్మీర్‌లో ఏళ్లుగా కొనసాగుతున్న ఉగ్ర దాడుల్లో ప్రత్యేకంగా సిక్కు వర్గాన్ని లక్ష్యంగా చేసుకోవడం ఇదే తొలిసారి.

# 6 గంటల్లో 3,300 మంది..

**ఇంటర్నెట్ డెస్క్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి భయభ్రాంతులకు గురిచేసింది. ఈ ఘటనతో వణికిపోయిన పర్యటకులు వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని వీడుతున్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో ప్రజలు సొంత ప్రాంతాలకు తిరుగు ప్రయాణమయ్యారు. కేవలం 6 గంటల వ్యవధిలోనే 3,300 మంది శ్రీనగర్‌ను వీడినట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. "ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్ నుంచి పర్యటకుల సురక్షిత ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశాం. విమానాశ్రయంలో రద్దీ దృష్ట్యా ప్రత్యేక సదుపాయాలు కల్పించాం. ఆహారం, నీరు అందించాం. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీనగర్ ఎయిర్‌పోర్టు నుంచి 20 విమానాలు వెళ్లాయి. 3,337 మంది పర్యటకులు ఈ ప్రాంతాన్ని వీడారు. ప్రయాణికుల సౌకర్యం కోసం అదనపు విమానాలు అందుబాటులో ఉంచాం. టికెట్ ధరలు పెంచొద్దని విమానయాన సంస్థలను ఆదేశించాం. ఇప్పటికే అన్ని ఎయిర్‌లైన్లు టికెట్ క్యాన్సిలేషన్, రీషెడ్యూల్ ఛార్జీలను రద్దు చేశాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో మనమంతా పర్యటకులకు అండగా నిలవాలి" అని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

**ఇంటెలిజెన్స్ 'హాట్‌సమ్మర్' హెచ్చరికలను పెడచెవిన పెట్టారా..!**

పర్యటకులు వీడుతుంటే బాధగా ఉంది: ఒమర్ అబ్దుల్లా

మరోవైపు తాజా పరిణామాలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి స్పందించారు. "కశ్మీర్ లోయ నుంచి అతిథులు వీడుతుంటే నా హృదయం ద్రవిస్తోంది. అయితే వారు ఎందుకు వెళ్లిపోవాలనుకుంటున్నారనేది నేను అర్థం చేసుకోగలను. పర్యటకుల తిరుగు ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. కేంద్రం కల్పించిన అదనపు విమానాలతో పాటు రోడ్డు మార్గంలోనూ ప్రయాణ సౌకర్యాలు కల్పించాం" అని సీఎం వెల్లడించారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3గంటల సమయం సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యాటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు గాలింపు చేపట్టాయి. మృతుల కుటుంబాలకు జమ్మూకశ్మీర్ ప్రభుత్వం రూ.10లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించింది.



# జమ్ముకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

శ్రీనగర్: కశ్మీర్ లోయలో ఉగ్రదాడి ఘటన వేళ బారాముల్లాలో తాజాగా ఎన్‌కౌంటర్ జరిగింది. భారత సైన్యం జరిపిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్టు సమాచారం. ఈ క్రమంలో ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు సైన్యం ప్రకటించింది. వివరాల ప్రకారం.. బారాముల్లలో బుధవారం ఉదయం ఎన్‌కౌంటర్ జరిగింది. భారత సరిహద్దుల నుంచి చొరబాటుకు యత్నిస్తున్న ఇద్దరు ఉగ్రవాదులను సైన్యం హతమార్చింది. ఈ సందర్భంగా ఉగ్రవాదుల నుంచి భారీ స్థాయిలో మందుగుండు సామగ్రి, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు సైన్యం ప్రకటించింది. దీంతో, యూరి సెక్టార్‌లో కూంబింగ్ కొనసాగుతోంది.



## కర్ణాటక సీఎంను, డిప్యూటీ సీఎంను చంపేస్తాం.. సిద్ధూ, డీకేలకు బెదిరింపు మెయిల్స్..!



కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ను హతమారుస్తామని బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. సీఎం, డిప్యూటీ సీఎంలను దారుణంగా హత్య చేస్తామని ఓ దుండగుడు ఈ మెయిల్‌లో బెదిరింపు సందేశం పంపాడు. కర్ణాటక విధానసౌధ పోలీసులు ఈ విషయాన్ని వెల్లడించారు. రాంపురకు చెందిన ప్రభాకర్ అనే వ్యక్తికి తాను కోటి రూపాయలు అప్పుగా ఇచ్చానని, దానిని ఇంకా తిరిగి చెల్లించనందున అతడిని కూడా హత్య చేస్తానని మెయిల్‌లో ఆగంతకుడు పేర్కొన్నాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. సింధార్ రాజపుత్ అనే వ్యక్తి పేరిట మెయిల్ వచ్చినట్లు గుర్తించామని, తదుపరి విచారణ కొనసాగుతోందని అన్నారు. త్వరలోనే నిందితుడిని అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు. బెదిరింపు మెయిల్ నేపథ్యంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నివాసాల దగ్గర భద్రతను కట్టుదిట్టం చేశామని చెప్పారు.

## ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు



**న్యూఢిల్లీ:** ఉగ్రవాదానికి భారత్ ఎన్నటికీ తలొగ్గదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. 'భారమైన హృదయంతో పెహల్‌గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారికి అంతిమ నివాళులర్పిస్తున్నాను. భారత్ ఉగ్రవాదానికి తలొగ్గదు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోం' అని షా తీవ్రంగా హెచ్చరించారు. ఈ మేరకు మృతులకు నివాళులర్పిస్తున్న ఫొటోలను ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇవాళ ఉదయం శ్రీనగర్ చేరుకున్న అమిత్ షా.. పెహల్‌గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారిని పరామర్శించి ఓదార్చారు. వారి వేదనను విన్నారు. ఈ సందర్భంగా తమ ఆప్తులను కోల్పోయిన వారు కేంద్ర మంత్రి ముందు కన్నీటి పర్యంతమయ్యారు. విహారయాత్ర కోసం వస్తే మావాళ్లను పొట్టన పెట్టుకున్నారంటూ రోదించారు. ఘటనకు కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యాటకులపై అడవిలో నుంచి హఠాత్తుగా ప్రత్యక్షమైన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మహిళలు, పిల్లలను వదిలిపెట్టి కంటికి కనిపించిన పురుషులను కాల్చుకుంటూ పోయారు. ఈ దాడిలో సుమారు 28 మంది టూరిస్ట్‌లు ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు, నలుగురు ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

## ఉగ్ర రక్కసిపై గళమెత్తిన కశ్మీర్.. ఆరేళ్లలో తొలిసారి బంద్!

**ఇంటర్నెట్ డెస్క్:** ఉగ్ర రక్కసికి జమ్మూ కశ్మీర్ మరోసారి ఉలిక్కిపడింది. పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్రదాడితో స్థానికుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. దీంతో శ్రీనగర్ సహా స్థానికంగా అనేక ప్రాంతాల్లో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. వీధుల్లోకి వచ్చి నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. తాజా ఘటనతో కశ్మీరీలు సిగ్గుతో తల దించుకుంటున్నారని అన్నారు. అటు నేషనల్ కాన్ఫరెన్స్ కూడా లాల్‌చౌక్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టింది.

**ఆరేళ్లలో తొలిసారి..**

రాజకీయ పార్టీలు సహా అన్ని వర్గాల ప్రజలు ఉగ్ర చర్యలను ఖండిస్తూ నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో శ్రీనగర్ సహా అనేక చోట్ల బంద్ పాటించారు. కశ్మీర్ ఆర్థిక వ్యవస్థ మూలాలను దెబ్బతీశారని ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ఇటీవలి కాలంలో దుకాణాలు మూతపడటం ఇదే తొలిసారి. ఆగస్టు 2019కు ముందు ఇక్కడ ఇటువంటివి సర్వసాధారణం కాగా.. ఆర్టికల్ 370 రద్దు తర్వాత, గత ఆరేళ్లలో కశ్మీర్‌లో బంద్ పాటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

**పహల్గాం ఉగ్ర దాడి.. పాక్ ఆర్మీ చీఫ్ ఉసిగొల్పారా..?**

"ఇటువంటివి మళ్లీ పునరావృతం కాకూడదు. కశ్మీర్ పేరుతో, ఏదైనా వర్గం పేరుతో ఇలాంటివి మరోసారి జరగకూడదు. అమాయకుల ప్రాణాలు తీయడం అంటే మొత్తం మానవాళినే చంపడంతో సమానం" అని హాజీ బాషిర్ అహ్మద్ అనే శ్రీనగర్ వాసి మీడియాతో పేర్కొన్నాడు. వీలైనంత త్వరగా ఉగ్రవాద మూలాలను పెకిలివేసేలా చర్యలు చేపట్టాలని స్థానిక పండ్ల వ్యాపారి జీఎం బాండే పేర్కొన్నాడు. కశ్మీరీ ప్రజలు ఉగ్రవాదానికి ఎప్పుడూ వ్యతిరేకమేనన్నాడు. అయితే, కశ్మీరీ సమాజాన్ని కించపరచడం, స్థానిక ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు ప్రభుత్వం ఏం చర్య తీసుకున్నా తాము మద్దతు ఇస్తామన్నారు.

**ప్రపంచానికి సందేశం చాటేందుకే..**

ఉత్తర కశ్మీర్‌లోని కుప్వారా జిల్లా హంద్వారాలో నిరసనలు చేపట్టారు. ఉగ్ర చర్యకు వ్యతిరేకంగా దక్షిణ కశ్మీర్‌లోనూ నిరసనలు వెల్లువెత్తాయి. 2016లో హిజ్‌బుల్ ముజాహిదీన్ ఉగ్రవాది బుర్హాన్ వానీ హతమైన తర్వాత ఇదే విధంగా స్థానికులు వీధుల్లోకి వచ్చారు. కశ్మీరీలు ఉగ్రవాదంతో లేరనే సందేశాన్ని ప్రపంచానికి చాటేందుకే ఈ నిరసనలు చేస్తున్నామని, పర్యటకులపై దాడిని ఖండిస్తున్నామని స్థానిక సామాజిక కార్యకర్త తౌసీఫ్ అహ్మద్ పేర్కొన్నారు. దాడికి పాల్పడినవారు జమ్మూ కశ్మీర్ ప్రజల మేలు కోరే వారు కాదని నేషనల్ కాన్ఫరెన్స్ నేత, శ్రీనగర్ ఎంపీ అగా సయ్యద్ రుహుల్లా మెహ్‌దీ పేర్కొన్నారు. నిందితులను త్వరలోనే పట్టుకొని చట్టం ముందు నిలబెడుతామన్నారు. రాంబన్ జిల్లాలోనూ నిరసనలు జరిగాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనలతో విలవిలలాడుతున్నప్పటికీ.. ఉగ్రదాడికి నిరసనగా బంద్ పాటించి శాంతియుతంగా నిరసనలు చేపట్టారు. ఈ పట్టణ చరిత్రలో తొలిసారిగా హిందూ, ముస్లిం వర్గాలు కలిసి ఉగ్రచర్యకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం గమనార్హం.

# కూటమి పాలనలో స్కీమ్‌లు కాదు.. స్కామ్‌లు పెరిగాయి

-మొదటిపేజీ తరువాయి

మార్గాని భరత్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. ఉర్సా కంపెనీ ద్వారా వేల కోట్ల రూపాయలు విలువైన భూములను అన్యాక్రాంతం చేసే ప్రయత్నం చేస్తోంది కూటమి ప్రభుత్వం. ఇది అధికార దుర్వినియోగం కాదా?. నీతి నిజాయితీలకు మారుపేరైన ఐపీఎస్ అధికారి సీఎస్ఆర్ ఆంజనేయులను అరెస్టు చేయటం దారుణం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోంది. జిందాల్ లాంటి సంస్థలను అవమానపరుస్తుంది. దావోస్ వెళ్ళిన చంద్రబాబు ఒక్క రూపాయి అయినా ఎంఓయూ చేసుకోగలిగారా?.

ఉర్సా భూముల స్కామ్ నుండి ప్రజలను డైవర్ట్ చేయటానికి మాజీ ఏపీఎస్ ఆఫీసర్ సిఎస్సార్ ఆంజనేయులును అరెస్టు చేశారు. చంద్రబాబు చెప్పారు కదా అని అధికారులు ఆలోచించకుండా అరెస్టులకు పాల్పడితే కచ్చితంగా భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో చంద్రబాబు ఒక్క ప్రభుత్వం మెడికల్ కాలేజ్ కూడా రాష్ట్రానికి తీసుకురాలేదు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు ధారాదత్తం చేయడం ఏమిటి?.

రాజమండ్రిలో అవినీతి జరగకుండా కాపాడే ప్రయత్నం



చేస్తున్నాను. నగరంలో అధికార పార్టీ నేతలు భూములను కబ్జా చేసే ప్రయత్నాలు అడ్డుకుంటాం. బెల్ట్ షాపులు, మద్యం దుకాణాల వద్ద అనధికార పర్మిట్ రూములు విషయంలో కచ్చితంగా ఆందోళన చేస్తాం. రాజమండ్రిలో మెజారిటీ రావడానికి నీ గొప్పతనం నీ కుటుంబం గొప్పతనం కాదు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు రాజకీయ భిక్ష పెట్టింది వైఎస్ జగన్. వైఎస్సార్‌సీపీ రాజకీయ భిక్ష పెట్టంది. బొల్లినేనిలో మృతి చెందిన యువతికి ప్రభుత్వం తరపున ఇప్పటివరకూ ఎటువంటి సహాయం అందించలేదు. ఈవీఎం ఎమ్మెల్యేకు ఇంగ్లీషే రాదనుకున్నాను.. తెలుగు కూడా సరిగ్గా రాదని అర్థమైంది.. పుట్టినరోజుకి నివాళులర్పించడమేమిటి?. మాల వేసుకుని ఎమ్మెల్యే పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు. ప్రజా సంబంధాల వ్యవహారాలు సోషల్ మీడియాలో వస్తే కచ్చితంగా స్పందించాలి.


**కూటమి పాలనలో స్కీమ్ లు కాదు.. స్కామ్‌లు పెరిగాయి**

ప్రైవేట్ ఆసుపత్రిల్లో ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యం జరుగుతుందా?. ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో మద్యం అమ్మకాలు చేపడుతూ.. స్కాంను గత ప్రభుత్వానికి అంటకట్టడం దారుణం. చంద్రబాబు సమయంలోనే కొత్త డిస్టరీలకు అనుమతులు వచ్చాయి. లిక్కర్ వ్యవహారంతో సంబంధంలేని మిషన్ రెడ్డిని ఎందుకు లాగుతున్నారు. ఇవి కేవలం ప్రభుత్వం అనుసరిస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే. ఉర్సా భూముల కుంభకోణాన్ని డైవర్ట్ చేయడానికి రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రముఖులను ప్రభుత్వం అరెస్టు చేసే ప్రయత్నం చేస్తోంది. ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలి' అని హెచ్చరించారు.

# కేశినేని బ్రదర్స్ మధ్య వార్

**విజయవాడ :** బెజవాడ రాజకీయాలు మళ్లీ హీటెక్కాయి. కేశినేని నాని, కేశినేని చిన్నిల మధ్య మళ్లీ ట్వీట్ల యుద్ధం మొదలయింది. విశాఖపట్నంలో ఉర్సా క్లస్టర్ కంపెనీకి భూములను కేటాయించడంపై కేశినేని అభ్యంతరం తెలిపారు. ఈ మేరకు చంద్రబాబు నాయుడును ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు. ఉర్సా క్లస్టర్ కంపెనీకి ఒక విశ్వసనీయత లేదని, 2025లో స్థాపించిన సంస్థ కావడంతో దానికి అతి తక్కువ ధరకు భూములను కేటాయించడంపై కేశినేని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని తెలిపారు. ఈ సంస్థకు ఇచ్చిన భూముల కేటాయింపులను రద్దు చేయాలని కూడా కేశినేని నాని కోరారు. దీనిపై అనేక విమర్శలు కూడా వెల్లువెత్తుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు... విశాఖపట్నంలో అతి తక్కువ ధరకు ఉర్సా క్లస్టర్ కంపెనీకి అరవై ఎకరాలు కేటాయించడం ఇప్పటికే విమర్శలకు తావిచ్చింది. ఊరూ పేరులేని సంస్థకు అంత విలువైన భూములను ఎలా అప్పగిస్తారని జాతీయ మీడియాలో సయితం కథనాలు ప్రసారమయ్యాయి. 2025లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత స్థాపించిన పరిశ్రమకు అంత పెద్ద సంఖ్యలో భూముల ఎలా కేటాయిస్తారన్న ప్రశ్నలు బాగా వినపడుతున్నాయి. ఈ నేపథ్యంలో నిన్న చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా కేశినేని నాని ఆయనకు బర్త్ డే విషెస్ చెప్పారు. 2024లో తనకు సీటు దక్కకపోవడంతో కేశినేని నాని టీడీపీని వీడి వైసీపీలో చేరారు. వైసీపీ నుంచి పోటీ చేసినా విజయవాడ పార్లమెంటు ప్రజలు మూడో సారి ఆదరించలేదు దీంతో మళ్లీ కేశినేని నాని చంద్రబాబుకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం జరగుతుంది. ఈ నేపథ్యలోనే ఆయన బర్త్ డే కి నిన్న ట్వీట్ చేసి నేడు మరో





ట్వీట్ తో ఆయన సోదరుడు ప్రస్తుత ఎంపీ కేశినేని చిన్ని పితూరీలు చెప్పేందుకు సిద్ధమయ్యారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. కేశినేని నాని, కేశినేని చిన్నిలు అన్నదమ్ములయినప్పటికీ ఇద్దరి మధ్య ఆస్తుల వివాదాలతో పాటు రాజకీయ వైరుధ్యాలు ఉండటంతోనే ఈ ట్వీట్ వార్ స్టార్ట్ చేశారంటూ టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆరోపించారు. ఉర్సా క్లస్టర్ సంస్థ కేశినేని చిన్నికి చెందిందని, దానికి అంత పెద్ద సంఖ్యలో భూములు కేటాయించడాన్ని కేశినాని నాని తప్పు పట్టడం ఇప్పుడు బెజవాడ పాలిటిక్స్ లో హీట్ ను రాజేసినట్లయింది. కేశినేని చిన్నికి సంబంధించిన సంస్థ కాబట్టే తక్కువ ధరకు అరవై ఎకరాల విలువైన భూములను కేటాయించారన్న అర్థం వచ్చే రీతిలో కేశినేని నాని ట్వీట్ చేయడం టీడీపీ నేతల ఆగ్రహానికి గురి చేసింది. అయితే దీనిపై బుద్ధా వెంకన్న మినహా ఎవరూ స్పందించకపోయినా కేశినేని నాని మరోసారి తన సోదరుడు చిన్నిని లక్ష్యంగా చేసుకుని ఈ ట్వీట్ చేశారంటూ పెద్దయెత్తున సోషల్ మీడియాలో టీడీపీ నేతలు ధ్వజమెత్తుతున్నారు. నారా లోకేశ్ పేరును కూడా కేశినేని చిన్ని మద్యం, ఇసుక వంటి కేసుల్లో బయటకు తెస్తున్నారని కూడా కేశినేని నాని ట్వీట్ చేయడం ఇప్పుడు తెలుగుదేశం పార్టీలోనే కాదు.. కూటమి పార్టీల్లోనూ చర్చనీయాంశమైంది. మరోసారి బ్రదర్స్ మధ్య వార్ మళ్లీ మొదలయినట్లేనని విశ్లేషకులు చెబుతున్నారు

# ఆ కిరాతకులను వదలం

-మొదటిపేజీ తరువాయి

సీఎం చంద్రబాబు బుధవారం మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో హెలికాప్టర్‌లో ప్రకాశం జిల్లాకు వచ్చారు. చదలవాడ సమీపంలోని హెలిప్యాడ్ వద్ద దిగి అక్కడి నుంచి కాన్వాయ్‌లో అమ్మనబ్రోలు వెళ్లారు. ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ ప్రాథమికంగా హత్యకు సంబంధించిన అంశాలను బస్సులో సీఎంకు వివరించారు. మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ స్వామి, జిల్లా నాయకులను కూడా సీఎం వాకబు చేశారు.



**అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రులు**

మంగళవారం రాత్రి ఒంగోలులో హత్యకు గురైన వీరయ్యచౌదరి మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించారు. బుధవారం 12 గంటల ప్రాంతంలో పోస్టుమార్టం నిర్వహించి ఆయన స్వగ్రామమైన అమ్మనబ్రోలు తరలించారు. మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యేలు బీఎన్ విజయకుమార్, దామచర్ల జనార్దన్, అశోక్‌రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ తదితరులు ఆస్పత్రికి వచ్చారు. తొలుత ఎంపీ మాగుంట కార్యాలయంలో వారు భేటీ అయి వీరయ్య హత్య, తదనంతర పరిణామాలపై చర్చించారు. బుధవారం జరగాల్సిన డీఆర్సీ సమావేశాన్ని రద్దు చేసుకొని అమ్మనబ్రోలు వెళ్లి వీరయ్య అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంత్యక్రియల్లో వేలాది మంది టీడీపీ శ్రేణులు, అభిమానులు పాల్గొని వీడ్కోలు పలికారు.

**అన్ని కోణాల్లో విచారణ: హోం మంత్రి అనిత**

వీరయ్యచౌదరి హత్య కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. ఆయనకు చెందిన బియ్యం, లిక్కర్, రియల్ ఎస్టేట్ వ్యవహారాలపై దృష్టిపెట్టారు. ఆ కోణంలో పలువురిని అదుపులోకి తీసుకున్నారు. వైసీపీకి చెందిన రౌడీషీటర్, రేషన్ బియ్యం మాఫియా డాన్‌గా పేరొందిన హతుడి బద్ధ వ్యతిరేకిని కూడా అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు బెంగళూరు, రామాయపట్నం తదితర ప్రాంతాల్లో వీరయ్యకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపార లావాదేవీల అంశాలను క్షుణ్నంగా పరిశీలిస్తున్నారు. వీరయ్య హత్యను టీడీపీ అధిష్ఠానం సీరియస్‌గా తీసుకున్న విషయం తెలిసిందే. మంగళవారం అర్ధరాత్రికే హోంమంత్రి అనిత ఒంగోలు వచ్చి బుధవారం సాయంత్రం వరకు ఉండి దర్యాప్తును సమీక్షించారు. దీంతో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. వీరయ్య రాజకీయ నాయకుడు అయినప్పటికీ వ్యాపార రంగంలో కూడా బాగా రాణించారు. ఈ నేపథ్యంలో ఆయన స్వగ్రామమైన అమ్మనబ్రోలులో వ్యతిరేకులుగా ఉన్న వారిని కూడా వివి?ధ కోణాల్లో పోలీసులు విచారించారు. నాగులుప్పలపాడు మండలంలో రాజకీయంగా వీరయ్యకు వ్యతిరేకంగా ఉన్న, వైసీపీకి చెందిన ఒక రౌడీషీటర్‌పై పోలీసులకు అనుమానాలు వ్యక్తమయ్యాయి. మంగళవారం రాత్రి నుంచి అతని కోసం గాలించగా, బుధవారం మధ్యాహ్నం పోలీసులకు అందుబాటులోకి వచ్చినట్లు తెలిసింది. వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే అండదండలతో రేషన్ బియ్యం మాఫియా డాన్‌గా ఉన్నారు. విదేశీ మద్యం అక్రమంగా తెప్పించి వ్యాపారం చేయడంలోనూ కీలకపాత్ర పోషించారు.

**పొన్నూరులో ముగ్గురు అదుపులోకి**

టీడీపీ నాయకుడు వీరయ్య చౌదరి హత్యకేసులో ప్రకాశం జిల్లా పోలీసులు ముగ్గురు అనుమానితులను గుంటూరు జిల్లా పొన్నూరులో అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వీరయ్య హంతకులను కఠినంగా శిక్షిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన కొద్ది సేపటికే వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు ప్రాంతానికి చెందిన గోపి, అమీర్, అశోక్ అనే ముగ్గురు యువకులను ఒంగోలు తరలించినట్లు తెలుస్తోంది. ఈ అనుమానితులు స్వయంగా హత్యలో పాల్గొన్నారా? లేక హత్య కేసు నిందితులకు సహకరించారా? అనే ఊహాగానాలు చెలరేగుతున్నాయి. వీరయ్య హత్య రేషన్ బియ్యం అక్రమ రవాణా మాఫియా నేపథ్యంలో జరిగిందనే అనుమానాలున్న నేపథ్యంలో పొన్నూరు రేషన్ మాఫియా పేరు మరోమారు చర్చనీయాంశమైంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పొన్నూరు పట్టణానికి చెందిన అంజి బర్ణబాసు అనే రేషన్ బియ్యం వ్యాపారి హత్య అప్పట్లో సంచలనంగా మారింది. ఈ హత్య కేసులో వైసీపీకి చెందిన కీలక నాయకులు ఉన్నారని హతుడి కుటుంబసభ్యులు ఆరోపించారు. కాగా చేబ్రోలు అర్బన్ పోలీసులు కూడా మరో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలుస్తోంది. అందులో ఓ వ్యక్తి బర్ణబాసు హత్య కేసులో నిందితుడు కాగా, మరో వ్యక్తి చింటూ అని సమాచారం.

## టెన్త్‌లో పూలే గురుకుల విద్యార్థుల హవా

-మొదటిపేజీ తరువాయి

పాఠశాలలకు చెందిన 6,14,459 మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 ఎంజేపీ స్కూళ్లకు చెందిన 5,788 మంది విద్యార్థులకు తమ అదష్టాన్ని పరీక్షించుకున్నారు. వారిలో 95 శాతం మంది పదో తరగతి పరీక్షల్లో పాసైయ్యారు. 29 ఎంజేపీ స్కూళ్లలో వంద శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం. అదే సమయంలో ఎంజేపీ స్కూళ్లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదుకాకపోవడం మరో విశేషం. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు పరిశీలిస్తే... ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లతో సమానంగా ఎంజేపీ బీసీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. ఏపీ మోడల్ స్కూళ్లు 84 శాతం, సోషల్ వెల్ఫేర్ స్కూళ్లు 89.5 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ 67.6 శాతం, కేజీబీవీ పాఠశాలలు 83 శాతం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 71.9 శాతం, ఎయిడెడ్ స్కూళ్లు 73.3 శాతం, మున్సిపల్ పాఠశాలలు 69.3 శాతం, ప్రభుత్వ పాఠశాలలు 62.7 శాతం మాత్రమే ఫలితాలు సాధించాయి. ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు 95 శాతం మేర ఫలితాలు సాధించాయి. వాటితో సమానంగా ఎంజేపీ స్కూళ్లు కూడా 95 శాతం మేర ఫలితాలు సాధించడం విశేషం. టెన్త్ ఫలితాల్లో ఎంజేపీ బీసీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఎంజేపీ బీసీ స్కూళ్లు ఫలితాలు సాధించాయన్నారు. 29 స్కూళ్లో వంద శాతం పలితాలు రావడంపై ఆమె ఆనందం వ్యక్తంచేశారు.

## విద్యార్థినికి అభినందన



వాకాడు స్వర్ణసాగరం
ఏప్రిల్ 23

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో వాకాడు మండల పరిధిలోని బాలిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని ఈదురు కావ్య 515 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. దీంతో ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏవీఎస్ లక్ష్మి, ఉపాధ్యాయులు కలిసి అభినందించారు

## ఏపీ టెన్త్ ఫలితాలు.. బాలికలదే పైచేయి

-మొదటిపేజీ తరువాయి

93.90 శాతం ఉత్తీర్ణతతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో ఉండగా.. అల్లూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానంలో నిలిచింది. బాలికల్లో 84.09 శాతం, బాలురలో 78.31 శాతం పాసయ్యారు. 1,680 పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. మే 19 నుంచి 28 వరకు పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. కాకినాడ విద్యార్థినికి 600/600 మార్కులు కాకినాడ నగరంలోని భాష్యం పాఠశాలకు చెందిన నేహాంజని అనే బాలికకు 600/600 మార్కులు వచ్చాయి. మరోవైపు ఎలమంచిలి శ్రీచైతన్య స్కూల్‌లో చదువుతున్న ఎండ అనీష అనే విద్యార్థిని 599 మార్కులు సాధించింది. పల్నాడు జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి 598 మార్కులు వచ్చాయి. ఒప్పిచర్ల జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న పావని చంద్రిక ఈ ఘనత సాధించింది.

## తియ్యని పండ్ల వెనుక చేదు నిజాలు.

**విజయవాడ :** నూజివీడు.. మామిడి పండ్లకు కేరాఫ్ అడ్రస్. నూజివీడు ప్రాంతంలో దాదాపు 40 వేల ఎకరాల్లో మామిడి పంటను సాగు చేస్తున్నారు. ఇక్కడ కాయలు కోయకముందే వ్యాపారులు రైతులతో ఒప్పందం చేసుకొని తోటలను కొనుగోలు చేస్తారు. ఆ పంట వరకు డబ్బులు చెల్లించి.. కోత మొదలు పెడతారు. దీంతో రైతులకు పండ్లతో సంబంధం ఉండదు. కేవలం పండించడమే వారి బాధ్యత.ఇదంతా ఎలా ఉన్నా.. అసలు సమస్య అక్కడే మొదలవుతోంది. వ్యాపారులకు విక్రయించని రైతులు.. పండ్ల పండాక కోసి.. మార్కెట్లకు తరలిస్తారు. కానీ.. వ్యాపారులు కొనుగోలు చేసిన తోటల్లో.. పండ్లు పూర్తిగా పండకముందే.. కోస్తున్నారు. వాటికి రసాయనాలు పూసి.. తొందరగా పక్వానికి వచ్చేలా చేస్తున్నారు. ఇలా చేయడంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. వాటిని ఇతర పట్టణాలు, నగరాలకు తరలించి విక్రయిస్తున్నారు.రసాయనాలతో పక్వానికి తెచ్చిన పండ్లను తింటే ఆరోగ్య సమస్యలు బారినపడే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పండ్లను తీసుకోవడం ద్వారా.. క్యాన్సర్, అల్సర్, లివర్, కిడ్నీ, జీర్ణ సంబంధిత వ్యాధులు, కాళ్లు, చేతులు తిమ్మిర్లు, నరాల బలహీనతలకు గురయ్యే ప్రమాదం ఉంది. కాల్షియం కార్బైడ్ ద్వారా వెలువడే ఎసిటిలిన్ వాయువు.. నాడీ వ్యవస్థ మీద ప్రభావం చూపి తలనొప్పి, దీర్ఘకాలిక మత్తు, శక్తిని కోల్పోయే ప్రమాదముంది. చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తుతాయి.2011 ఆహార భద్రత, ప్రమాణాల నిబంధనలు ప్రకారం.. ప్రభుత్వం కార్బైడ్, ఎసిటిలిన్ రసాయనాలను నిషేధించింది. సహజంగా పండించే ఇథిలిన్‌ను మాత్రమే కొంత వరకు వినియోగించేందుకు అనుమతిచ్చింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. సుమారు 20 కిలోల పండ్లకు 5 గ్రాముల ఇథిలిన్‌ను వినియోగించాల్సి ఉంటుంది. మేలిమి పండులా కనిపించేందుకు వ్యాపారులు కార్బైడ్‌ను వినియోగిస్తున్నారు. ఆమోదించిన ఇథిలిన్‌తో పోలిస్తే కార్బైడ్, ఇతర రసాయనాలు మార్కెట్‌లో చౌకగా లభిస్తుండటంతో వీటిని వ్యాపారులు ఇష్టానుసారంగా వాడుతున్నారు.'కృత్రిమంగా పండించిన పండ్లను తిన్న వారికి వాంతులు, విరేచనాలు, దాహం ఎక్కువగా కావటం, కడుపులో తిప్పటం వంటి సమస్యలు వస్తాయి. మామిడి పండ్లను తినే ముందు ఉప్పు నీటిలో కడగాలి. కృత్రిమంగా పండించిన పండ్లను సాధ్యమైనంత వరకు తినకపోవడం మంచిది' అని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## జోరుగా బెట్టింగ్...

**విజయవాడ :** తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ భూతం ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసింది. ఎంతోమంది యువత ఆయుష్షును అర్ధాంతరంగా ముగిసేలా చేసింది. ఇక ఏపీలోని చాలా బార్‌లలో రోజూ బెట్టింగ్ నడుస్తుంది. ప్రతీదగ్గర స్క్రీన్‌లు వేసి బెట్టింగ్‌లు జోరుగా నడిపిస్తున్నారు. దీంట్లో ప్రజా ప్రతినిధులకు కూడా వాటాలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే వాళ్లవే బార్లు, వాళ్లవే బెట్టింగులు అని తెలుస్తోంది. ఉదాహరణకు ఏలూరులో రైల్వే స్టేషన్ సమీపంలో ఓ బార్ ఉంది. ఓపెన్ ఎయిర్ స్క్రీన్ ఏర్పాటు చేసి.. జోరుగా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది.దీనిపై ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేసింది. ఫలితంగా ఆన్ లైన్ బెట్టింగ్ కాస్త తగ్గింది. కానీ.. ఇన్నాళ్లు బెట్టింగ్ దోపిడీకి పాల్పడ్డ ముఠాలు ఇప్పుడు కొత్త దారిని ఎంచుకున్నాయి.ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఈ సమయంలో ఆన్ లైన్ బెట్టింగ్‌పై గట్టి నిఘా ఉంది. దీంతో బుకీలు రూచ్ మార్చి.. మళ్లీ పాత పద్ధతిని ఎంచుకున్నారు. ఆఫ్ లైన్ బెట్టింగ్ దందా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ఏపీ–తెలంగాణ సరిహద్దు పట్టణాల్లో ఈ దందా జోరుగా సాగుతోంది. ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, అశ్వరావుపేట, మధిర, కొత్తగూడెం, బూర్గంపాడు, భద్రాచలం, వైరా ప్రాంతాల్లో గుట్టుగా బుకీలు దందా సాగిస్తున్నారు.ఇటు నల్గొండ జిల్లాలోని హుజూర్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో ఆఫ్ లైన్ బెట్టింగ్ దందా జోరుగా సాగుతోందని తెలుస్తోంది. ఈ ప్రాంతాలకు అటు ఏపీ నుంచి ఇటు తెలంగాణ నుంచి బెట్టింగ్ రాయుళు వస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా బార్లు, చాయ్ కేఫ్‌లు, రెస్టారెంట్లు, లాడ్జీలు ఆఫ్ లైన్ బెట్టింగ్‌కు వేదికలయ్యాయి. చాలా రోజులుగా పోలీసులు ఈ ఆఫ్‌లైన్ బెట్టింగ్‌పై ఫోకస్ పెట్టడం లేదు. దీంతో బుకీలు రెచ్చిపోతున్నారు.ఆఫ్ లైన్ బెట్టింగ్ స్పాట్‌కు తక్కువ మంది వెళ్తున్నారు. అక్కడ ఉన్న బుకీలు, బ్రోకర్లు అమాయకులకు ఫోన్లు చేసి బెట్టింగ్ పెట్టేలా ప్రోత్సహిస్తున్నారు. దీంతో ఈ విష సంస్కృతి మారుమూల పల్లెలకూ పాకింది. నెలకు రూ.10 వేలు సంపాదించే వారు కూడా క్రికెట్ బెట్టింగ్‌కు బానిసలవుతున్నారు. బాల్ టు బాల్, ఓవర్ టు ఓవర్, వికెట్ టు వికెట్.. ఇలా రకరకాలుగా బెట్టింగ్ నడుస్తోంది. ఇప్పటికే ఎంతోమంది డబ్బులు పోగొట్టుకొని చెప్పలేని తిప్పలు పడుతున్నారు.ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లో మోసపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అనధికారిక వ్యక్తులు లేదా సంస్థలు బెట్టింగ్ నిర్వహిస్తే, మీ డబ్బును కోల్పోయే ప్రమాదం ఉంది. గెలిచినప్పటికీ, వారు చెల్లించకపోవచ్చు. ఆఫ్‌లైన్‌లో ఎంత మొత్తం బెట్ వేస్తున్నారో ట్రాక్ చేయడం కష్టం.

# నారా లోకేష్ సమర్థవంతమైన పాలనతో విద్య, ఐటీ రంగాల్లో సమూల మార్పులు. గంగిరెడ్ల మేఘుల దేవి

కొయ్యలగూడెం స్వర్ణ సాగరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా (మానవ వనరుల అభివృద్ధి), సమాచార సాంకేతిక శాఖ (ఐటీ), ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజి) శాఖల మంత్రిగా నారా లోకేష్ సమర్థవంతమైన పాలన అందిస్తున్నారని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) మహిళా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘుల దేవి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆమె తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,గత వైసీపీ ప్రభుత్వంలో ఈ శాఖల్లో ఒక్క పని కూడా సమర్థవంతంగా జరగలేదని విమర్శించారు. నారా లోకేష్ మంత్రిగా బాధ్య తలు స్వీకరించిన తర్వాత, కార్యదీక్షతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు ప్రారంభమయ్యాయని ఆమె తెలిపా రు. అంతేకాకుండా, టీసీఎస్ వంటి ప్రముఖ ఐటీ కంపెనీలు ఆ ంధ్రప్రదేశ్‌లో అడుగుపెడు తు న్నా యంటే, అది మంత్రి లోకేష్ చొరవ వల్లే సాధ్యమైం దని ఆ మె ప్రశంసించారు.వైసీపీ పా ల నలో భ్రష్టుపట్టిన వ్యవ స్థలను నారా లోకేష్ గాడిన పె డు తు న్నారని, రాష్ట్రంలో సమర్థ వం తమైన పాలనను పునరుద్ధరి స్తున్నారని గంగిరెడ్ల మేఘుల దే వి వెల్లడించారు. టీడీపీ నాయకులు,కొత్త రమ,సావిత్రి, పద్మ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం





పెళ్లకూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 23.

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 71.4 శాతం ఉత్తీర్ణతతో ప్రభంజనం సృష్టించారు. మండలంలో ఆరు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన మొత్తం 189 మంది ( బాలురు99, బాలికలు90) విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాశారు. వీరిలో 135 మంది( బాలురు79, బాలికలు56) ఉత్తీర్ణులయ్యారు. తాళ్వాయిపాడు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన నిఖిల శ్రీ 575 మార్కులతో మండల టాపర్ గా నిలిచింది. అలాగే శిరసనంబేడు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన హిందూ ప్రియ 560 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే పాలచ్చురు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన సునీత మార్కులతో 559 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## కొత్తూరు లేఅవుట్ గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న ఇంజనీరింగ్ అధికారులు బిజెపి నేత కైలాసం



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

మండలంలోని కొత్తూరు హౌసింగ్ లేఅవుట్లో బుధవారం బిజెపి మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం వి మోహన్ రావుమండల ఇంజనీరింగ్ సహాయకులు వర్క్ ఇన్స్పెక్టర్ లబ్ధిదారులతో కలిసిపురోగతిలో ఉన్న గృహ నిర్మాణాలను పరిశీలించారు. లబ్ధిదారులకు నాణ్యతా ప్రమాణాలతో గృహాలు నిర్మించి అందించి ఇచ్చేందుకు అన్ని హంగులతో సిద్ధం చేస్తున్నారు

## పదవ తరగతి పరీక్షా ఫలితాలలో తోటపల్లి గూడూరు 79% ఉత్తీర్ణత







### ప్రధమ ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచిన తోటపల్లి గూడూరు ఈదూరుజడ్పీపాఠశాలలు

### ఉపాధ్యాయుల కృషి కారణమంటున్న తల్లిదండ్రులు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

2024-25విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో తోటపల్లి గూడూరు మండలం 79% ఉత్తీర్ణత సాధించింది.ప్రథమ శ్రేణిలో తోటపల్లి గూడూరు జడ్పీ హైస్కూల్ కు చెందినబాలిక సిహెచ్ విజ్ఞాన్ జోషిక585 మార్కులు సాధించింది ద్వితీయ శ్రేణిలో ఈదూరుజడ్పీ హైస్కూల్ కు చెందిన కే సాయి తేజ 564 మార్కులు సాధించారు మూడవ శ్రేణిలో ఇదే పాఠశాలకు చెందిన కే లక్ష్మి 563 మార్కులు కైవసం చేసుకుందిఈ ఫలితాలు సాధించడంపై ఎంఈఓ వేణుగోపాల రెడ్డి పాత్రికేయులతో మాట్లాడారు.మొత్తం ఈ మండలం నుంచి బాల బాలికలుపదవ తరగతి పరీక్షలకు 352మంది హాజరుకాగా అందులో 205మంది ఉత్తీర్ణత సాధించారన్నారు ఇందులో బాలురు 147 మంది బాలికలు 205మంది ఉన్నారుఈ ఫలితాలు సాధించడంలోఆయా పాఠశాలల ప్రధానఉపాధ్యాయులుసహచర ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉన్నదని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## టిడిపి మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ నాయుడు భౌతికకాయానికి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ నివాళి

### టిడిపి జెండా కప్పి స్వయంగా పాడే మోసిన ఎమ్మెల్యే

### ధనుంజయ నాయుడు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం

### టిడిపి ఒక మంచి నాయకుడిని కోల్పోవడం భాధాకరం

ఐరాల, ఏప్రిల్ 23 స్వర్ణసాగరం

రోడ్డు ప్రమాదంలో టీడీపీ మాజీ వైస్ ఎంపిపి ధనుంజయ నాయుడు మృతి పట్ల పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న మురళీమోహన్, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సిఆర్.రాజన్ , మరియు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ఐరాల మండలం, నాంపల్లె గ్రామానికి చేరుకుని ధనుంజయ నాయుడు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. భాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం తెలిపారు. అనంతరం ధనుంజయ భౌతికకాయానికి గౌరవంగా తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను గుర్తు చేసుకున్నారు. అనంతరం ధనుంజయ నాయుడు అంతిమ యాత్రలో పాల్గొన్న మురళీమోహన్ స్వయంగా పాడేను మోసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ నాయుడు మృతి పార్టీకి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రాజకీయ జీవితంలో తెలుగుదేశం పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావం, ప్రజా సేవలు చిరస్మరణీయం అని అన్నారు. ధనుంజయ నాయుడు కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియూసీ కార్యదర్శి యువరాజుల నాయుడు, ఐరాల మండల టిడిపి అధ్యక్షులు గిరిధర్ బాబు, చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మరియు జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## నవదంపతులకు "ఎంపీ పుట్ట మహేష్ పెళ్లి కానుక" అందజేత.



ఏలూరు స్వర్ణ సాగరం

వివాహ బంధంతో ఒకటైన నూతన దంపతులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన కార్యాలయం సిబ్బంది ద్వారా "మహేష్ అన్న పెళ్లి కానుక" అందజేశారు. దెందులూరు మండలం, అలుగులగూడెం గ్రామానికి చెందిన దాసే చింతయ్య, రంగమ్మ దంపతుల కుమారుడు ఉదయ భాస్కర్ కు, ఏలూరు జిల్లా ధర్మాజీగూడెంనకు చెందిన జాస్మిన్ రాణితో ఏలూరు పట్టణ పరిధిలోని కంద్రిక గూడెం సెంటర్ లో గల శుభలేఖ కళ్యాణ మండపంలో మంగళవారం వైభవంగా వివాహం జరిగింది. ఆహ్వానితుల పిలుపు మేరకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా "మహేష్ అన్న పెళ్లి కానుక" అందజేయించారు. అలాగే నూతన దంపతులకు ఆశీస్సులు అందించారు.

## ఆదివాసీ ప్రాంతంలో అందరికీ అందుబాటులో ఉండేవిధంగా కొత్త అంబులెన్స్ ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



పోలవరం స్వర్ణ సాగరం

ఐటీడిఏ కె.ఆర్ పురం లో నేడు మంత్రి పోలవరం నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఐటిడిఎ పి ఓ రాములు నాయక్ మరియు డి ఎం హెచ్ ఓ సురేష్ ఆధ్వర్యంలో కొత్తగా ఆరోగ్య సేవల కోరకు కొనుగోలు చేసిన అంబులెన్స్ ను పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ , పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బురగం శ్రీనివాస్ , ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు,జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొటికలపూడిగోవిందరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ,జిల్లా కార్యదర్శి గెడ్డమనుగు రవి కుమార్,గోపాలాపురం జనసేన ఇంచార్జ్ సువర్ణ రాజు,చింతలపూడి జనసేన ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య, పోలవరం నియోజకవర్గం ఏడు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం, బీజేపీ మండల అధ్యక్షులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశానికి రెవెన్యూ అధికారులు డుమ్మా

### సాఫీగా జరిగిన సమావేశం





తోటపల్లి గూడూరు మండల పరిషత్ బుధవారం నిర్వహించినసర్వసభ్య సమావేశానికి రెవెన్యూ అధికారులు గైర్హాజరు కావడం చర్చకు దారి తీసింది.ఎంపీపీ ఉప్పల స్వర్ణలత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలోఎంపీడీవో సూచనలతోప్రధానంగా వ్యవసాయ విద్యా వైద్యంపశు సంవర్ధకజాతీయ ఉపాధి హామీ ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ఆర్టీసీ గృహ నిర్మాణ శాఖతదితర శాఖలఅధికారులు తమ శాఖల పనితీరును జరుగు తున్న అభివృద్ధి వివరించారు. నరుకూరు ఎంపీటీసీ కొణతం రఘు బాబు రెవిన్యూ అధికా రుల గైర్హాజరుపై ప్రశ్నించారు అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖ ప్రతినిధులు హాజరు కాకపోవడం పట్ల ఆందోళన వెలిబుచ్చారుగతంలో సేకరించిన జగనన్న లేఅవుట్లు అసంపూర్తిగా ఉన్నాయని కనీసం పట్టాలు ఇచ్చిన దాఖలాలు కూడా లేవనినరుకూరు గ్రామంలో డంపింగ్ యార్డుభూమి కోసం దాఖలు చేసుకున్నఅర్జీ పెండింగ్లో ఉందన్నారు.ఈ సమావేశంలోఎంపీడీవో కే వెంకటేశ్వర్లు జడ్పిటిసి ఎంబేటి శేషమ్మ మండల ఉపాధ్యక్షులుశ్రీనివాసులు నాయుడు ఎంపీటీసీలు సర్పంచులు ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఈదూరులోవ్యవసాయ అవగాహన సదస్సు



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

మండలంలోని ఈదూరు గ్రామములోబుధవారం భూసార పరీక్షల నిర్వహణ మరియు వరికి ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు మట్టి నమూనాల సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు మట్టి నమూనాలను సేకరించు విధానము భూసార పరీక్షల ఆవశ్యకత గురించి వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ రాజ్ కుమార్ వివరించారు ప్రత్యామ్నాయ పంటలుగా ఆరుతడి పంటలైన మినుము పెసర రైతులు పండించుకొని తక్కువ కాల పరిమితిలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పొందగలరని మరియు భూసారాన్ని కూడా పెంపొందించుకోవచ్చని వ్యవసాయాధికారిని శిరీష రాణి అవగాహన కల్పించారు రైతు పొలంలో మట్టి నమూనా సేకరణ జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు స్వాతి వైష్ణవి వినీల్, విద్యాసాగర్ మరియు రైతులు పాల్గొన్నారు

## పదవీ విరమణ పొందుతున్న రాజేంద్రని సన్మానించిన తిరుమల హరినాథ్




ఐరాల, ఏప్రిల్ 23 స్వర్ణ సాగరం

పదవి విరమణ పొందుతున్న రాజేంద్ర అని సన్మానించిన తిరుమల హరినాథ్. బుధవారం పులిచెర్ల మండలం లోని కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ నేడు పదవి విరమణ పొందుతున్న రాజేంద్ర ని గజమాలతో దుశ్యాలవ తో ఘనంగా సన్మానించిన ఐరాల మండలం వేదగిరి వారి పల్లి పంచాయతీ జనసేన పార్టీ వైస్ సర్పంచ్ తిరుమల హరినాథ్. ఆయన మాట్లాడుతూ ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసి సేవలందించారు. రాజేంద్ర పలు పాఠశాలలో విధులు నిర్వహించి ఎంతోమంది తల్లిదండ్రుల మన్ననలు కొన్ని వ్యక్తి ఎంతోమంది విద్యార్థి భవిష్యత్తుని తీర్చిదిద్ది ఉపాధ్యాయుడిగా మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. విద్యార్థులతో విద్యార్థులు తల్లిదండ్రులతో ఎంతో సేవా భావంతో ఉండేవాడని తెలియజేశారు. వృత్తి దైవంగా భావించి వారని అన్నారు. తోటి ఉపాధ్యాయులుతో విద్యార్థులతో విద్యార్థులు తల్లిదండ్రులతో ఎంతో స్నేహభావంతో ఉండేవాడిని అన్నారు. ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు బృందం, ఎం ఈ ఓ పోకల తాతయ్య, తమ్మిశెట్టి హేమ కిషోర్, తిరుమల శ్రీపతి, తిరుమల అనిల్ కుమార్, అక్క నాగరాజా, వెంకట సిద్ధులు తిరుమల శేఖర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 91.34% ఉత్తీర్ణత సాధించినకోడూరు బాలికల గురుకుల పాఠశాల






తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

మండలంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురుకుల పాఠశాల 10వ తరగతి పరీక్ష ఫలితాలలో91. 34% సాధించినట్లు. కళాశాల ప్రిన్సిపాల్ఎస్తేరమ్మ తెలిపారు. మొత్తం 79 మంది బాలికలకు గాను 72 మంది పాసైనట్లు చెప్పారు. ప్రథమ స్థానంలో ఎం జెస్సి559మార్కులు పొందగా ద్వితీయ స్థానంలోడి హారిక 547 మార్కులు సాధిస్తే మూడవ స్థానంలో డి రాజశ్రీ 546 మార్కులు పొందారు. ప్రిన్సిపాల్ సహచర ఉపాధ్యాయుల కృషితో ఉత్తీర్ణతా శాతం సాధించినట్లు బాలికల తల్లిదండ్రులు హర్షం వెలిబుచ్చారు

## అద్భుత ఫలితాలను సాధించిన పల్లిపాడు విద్యార్థులు.

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఏప్రిల్ 23



2025, మార్చిలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పల్లిపాడు విద్యార్థులు విజయదుందుభి మోగించారు. 23.04.2025 వ తేదీన విడుదలైన ఫలితాలలో మెరిట్ మార్కులు సాధించారు.600 మార్కులకు గాను ప్రధమస్థానం

1. గూడూరు, నవ్యత 577 మార్కులు
2. ద్వితీయస్థానం – వెండికళ్ళు, ప్రణవి సాయి – 576 మార్కులు
3. తృతీయ స్థానం కాటూరి, సరస్వతి 574 మార్కులు
4. తరువాతి స్థానం జానా. శిషి త 573 మార్కులు

పాఠశాలలో 12 మంది విద్యార్థులు 500 కి పైగా మార్కులు సాధించి మండల స్థాయిలో తమ హవాను కొనసాగించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడ్లూరు. సుబోస్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఘనవిజయం సాధించడానికి కృషి చేసిన పాఠశాల సిబ్బందికి ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## గత 30 సంవత్సరాల పోరాటంతో మాదిగల ఆకాంక్ష నెరవేరింది

### ఎస్సీ వర్గీకరణ విజయసారథి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

### ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సంబరాలు

ఐరాల ,ఏప్రిల్ 23 స్వర్ణ సాగరం

ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసిన సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఈఎఫ్ జిల్లా నాయకులు టీచర్ కొఠారి ప్రభాకర్ మాదిగ అన్నదానం చేశారుఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నల్లమడుగుల రవి మాదిగఎమ్మార్పీఎస్ మండల నాయకులు నీరుకొండ హరి మాదిగమారేపల్లి శ్రీధర్ మాదిగ ఆధ్వర్యంలో ఐరాల మండలం అంబేద్కర్ విగ్రహం వద్ద విజయ సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ,ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి సంగీతం అనిల్ కుమార్ మాదిగ లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించిన అనంతరం మహాజననేత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహా జననేత మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాట ఫలితమే నేడు వర్గీకరణ జరిగిందని ఈ వర్గీకరణ అములుతో మాదిగ జాతి అమరవీరులకు అంకితం అవుతుందని కొనియాడారు ఎప్పటికీ మందకృష్ణ మాదిగ కు యావత్ జాతి రుణపడి ఉంటుందని తెలిపారు ఈ వర్గీకరణ అమలుతో ఎవరికి ఎటువంటి నష్టం జరగదని మొత్తం షెడ్యూల్ కులాలకు ఎస్సి 59 ఉప కులాల ప్రజలకు మొత్తము 15 శాతము రిజర్వేషన్ ఉండగా అందులో వారి వారి జనాభా దామాస ప్రకారం గ్రూప్1 రెల్లి ఉపకులాలకు 1 శాతం, గ్రూప్ 2 మాదిగ ఉప కులాలకు 6.5 శాతము, గ్రూప్ 3 మాల ఉప కులాలకు 7.5 శాతము గా వర్గీకరించి రెండు మూడు గ్రూపుల్లో 0.5 శాతము ఉన్నందున దీన్ని




సర్దుబాటు చేసేందుకు కేంద్రం అమలు చేస్తుందని దీంతో ఎవరికీ ఎటువంటి నష్టం లేదని అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నీరుకొండ ప్రకాష్ మాదిగు ఎమ్మార్పీఎస్ పూతలపట్టు నియోజకవర్గ నాయకులు తగిర్ రాజేష్ మాదిగ కారుమంచి గణపతి,రోడ్డు గోవర్ధన్,నల్లమడుగు యువరాజ్ మరియు నాగంవాండ్లపల్లె ఎండబ్ల్యా గ్రామస్తులు,రంగమ్మ చెరువు ఎండబ్ల్యా ,గ్రామస్తులు నీరుకొండ చలపతి మాదిగ సంగీతం రాకేష్ మాదిగ తగిర్ నాగరాజు మాదిగతదితరులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి ఫలితాల్లో MVRR జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభంజనం

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

ఇందుకూరుపేట మండలం నరసాపురంలోని స్థానిక MVRR జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులు మండల స్థాయిలో పదవ తరగతి ఫలితాల్లో విజయ ప్రభంజనాన్ని కొనసాగించారు. 2025 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాలు వెల్లడయ్యాయి . ఇందులో 59 సంవత్సరాల పాఠశాల పదవ తరగతి ఫలితాల చరిత్రలో మొట్టమొదటిసారిగా అద్భుతమైన మార్కులతో గుడి భార్గవ్ 600 మార్కులకు గాను 593 మార్కులు సాధించి మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు. పాఠశాల స్థాయిలో గుడి భార్గవ్ 593 మార్కులతో ప్రథమ స్థానాన్ని, షేక్ షాదికా 563 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, పామంజి మహేష్ 549 మార్కులతో తృతీయ స్థానాన్ని సొంతం చేసుకున్నారు.510 కి పైగా 12 మంది విద్యార్థులు సాధించడం మరో అద్భుతమని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ అఖండ విజయాన్ని సాధించడం మా పాఠశాలకు గర్వకారణం అని పాఠశాల యాజమాన్య కమిటీ అభినందించింది. ఒక రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో, అంకిత భావం గల అనుభవజ్ఞులైన సిబ్బందిని కలిగి ఉండటం మా పాఠశాల బలమని , ఈ స్థాయి విజయం సాధించడం మా విద్యార్థుల సామర్థ్యానికి ప్రతీక అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు కొనియాడారు. ప్రభుత్వ పాఠశాల అంటే ఒక నమ్మకమని, అది ఈ ఫలితాలతో వెల్లడైందని విద్యార్థి భార్గవ్ తల్లిదండ్రులు శ్రీనివాసులు, సుజాత తెలిపారు. ఇదంతా అనుభవజ్ఞులైన సిబ్బంది వల్లే సాధ్యమైందని విజేతల తల్లిదండ్రులు తెలిపారు. ఇంతటి



గొప్ప ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు , గ్రామస్తులు , పూర్వ విద్యార్థులు కొనియాడారు.

## పట్టుబడిన మాంగల్య చైన్ అపహరించుకున్న నలుగురు వ్యక్తులు



మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి రత్న, ఐపీఎస్ మరియు పెనుకొండ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి నరసింగప్ప ఉత్తర్వుల మేరకు మడకశిర సీఐ ఎస్ . నాగేష్ బాబు, ట్రైనీ డి.ఎస్.పి .కే ఉదయపావని మరియు వారి సిబ్బందితో పాటు మడత తర మండలం, కాటమ్రి గ్రామము క్రాస్ ఎన్ ఎచ్ 544 రోడ్డులో వచ్చు పోవు వాహనములు తనికి చేస్తూండగా అదే సమయంలో ఒక స్కూటీ మోటార్ సైకిల్ మరియు ఒక డిస్కోవర్ మోటార్ సైకిల్ లో నలుగురు వ్యక్తులు కల్లుమర్రి గ్రామము వైపు నుండి హిందూపురం పోవు రోడ్డు వైపు వస్తూ వుండి ఇక్కడ వున్న పోలీస్ లమైన మమ్మలను చూసి వారి వాహనములును వెనుకకు తిప్పుకొని వెల్లుపోవుటకు ప్రయతించగా ఈ దినం అనగా 23.04.2025 వ తేదిన సాయంత్రం 4.00 గంటలకు మడకశిర ఇన్స్పెక్టర్ ఎస్ నాగేష్ బాబు, ట్రైనీ డీస్పీపి . కే ఉదయపావని మరియు వారి సిబ్బంది ఏ ఎస్పై ముత్యాలన్న, ఎచ్ సి –1888, రామిరెడ్డి, పీసీ , అన్వేష్ మరియు హెచ్ జి –58 తో పాటు సదరు వ్యక్తులను చుట్టిముట్టి పట్టుకోని సదరు వ్యక్తులను విచారించగా వారిలో మొదటి వ్యక్తి పేరు 1). సత్యప్ప గారి హరీష్, వయస్సు 20 సంవత్సరాలు తండ్రి హనుమంతరాయప్ప బెడత్తూర్ గ్రామము, మిడిగేసి మండలం, మధుగిరి తాలూకా, తూముకూరు జిల్లా, కర్ణాటక రాష్ట్రం. 2), వలగటప్పగారి రమేష్, వయస్సు 37 సంవత్సరాలు తండ్రి అంజనప్ప, కులం మాదిగ, కల్లుమర్రి గ్రామము, మడకశిర మండలం 3), ఎన్ బి . రాఖేష్ బాబు వయస్సు 15 సంవత్సరాలు తండ్రి ఆస్వార్థనారాయణ కులం మాదిగ, నాల్లేకామనహల్లీ గ్రామము, మిడిగేసి మండలం, మధుగిరి తాలూకా, టుంకూర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం 4) కాకప్పగారి అరవింద్, వయస్సు 18 సంవత్సరాలు, తండ్రి కే రామంజప్ప, కులం మాదిగ, శ్రీరంగరాజుపల్లి గ్రామము, పరిగి మండలం అను మేము నలుగురు జలాలకు మరియు చెడు వ్యాసనాలుకు బానిసై 18.04.2025 తెల్లవారుజామున సుమారు 5.00 గంటలకు కల్లుమర్రి గ్రామమునకు చెందిన ఈడిగ శ్రీనివాసులు తండ్రి వెంకటేసులు మరియు అతని భార్య ఈడిగ సుభాషిణిని ఇద్దరు వారి మోటార్ సైకిల్ పైన వారి పోలము వద్ద వున్న పశువుల కొట్టము వద్దకు పోవుచుండగా దారి మద్యలో మేము మా యొక్క మోటార్ సైకిల్ లో పోయి వారి వద్ద నుండి ఒక బంగారు మాంగల్యం చైన్ మరియు వెండి మెడ చైను అపహరించుకొని పోయి దాని కొద్దిరోజులు రమేష్ యొక్క ఇంటిలో దాచిపెట్టుకొని ఎవ్వరికీ అనుమానము రాకుండా చూసుకొని ఈ దినము వాటిని అమ్ముకొని అందులో వచ్చిన డబ్బులను అందరము సరిసమానంగా పంచుకుందాము అని పోవుచుండగా ఇప్పుడు మీరు వచ్చి పట్టుకున్నారు అని వారు చేసిన నేరము ఒప్పుకున్నారు. అంతట ఇన్స్పెక్టర్ ఎస్. నాగేష్ బాబు సదరు వ్యక్తులను మడకశిర పోలీస్ స్టేషన్ నేర సంఖ్య 67/2025 యూ /ఎస్ 304(2) 1/%ష%3(5) బి ఎన్ ఎస్ కేసులో ముద్దాయిలు గా గుర్తించి అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కూటమి ప్రభుత్వంలో దళితులపై పెరిగిన దాడులు

### దళితులను గ్రామ బహిష్కరణ చేసినా స్పందించని కూటమి ప్రభుత్వం

### సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి



మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

ఎన్నికల సమయంలో మనుషులంతా ఒక్కటే ప్రతి కులాన్ని అభివృద్ధి చేస్తాం అని నమ్మించి గెలుపొందిన తర్వాత మీరు దళితులు మాతో పాటు కలిసి ఉంటారా? మీరు మాతో కలిసి ఉండడానికి అర్హులా అని అధికార పార్టీకి చెందిన ఒక కులం వారు అన్నమయ్య జిల్లా రాజంపేట లో మాదిగపల్లెకి చెందిన దళితులను వివక్షకు గురి చేసిన సంఘటన కూటమి ప్రభుత్వ తీరను తెలుపుతోందని సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఆధునిక యుగంలో దళితవాడలు ఇంకా వెలివేతలకు గురి అవుతున్నాయి అంటే మనం ఏ సమాజంలో ఉన్నామో అర్థం కావడంలేదని కూటమి ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన సంఘటనలు జరుగుతున్నా ప్రభుత్వానికి మాత్రం దళితులు పట్టనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా ఎవరు మాత్రం ఎస్సీ కులం లో పుట్టాలని కోరుకుంటారని దళితుల గురించి నీచంగా మాట్లాడిన సంఘటనలు ఉన్నాయని అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్న ఈ తరుణంలో ఇలాంటి సంఘటనలు జరగడం చంద్రబాబు కు దళితులపై వివక్ష ఎంత ఉందో అర్థం అవుతోందన్నారు.ఈ వివక్షలో భాగంగానే మూడు రోజుల క్రితం స్వయానా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో కూడా దళితులను సాంఘిక బహిష్కరణ గురిచేసి దళితులకు ఎటువంటి నిత్యావసరాలు ఇవ్వకూడదని వారందరినీ వెలివేసిన సంఘటన చూస్తే దళితులకు ఆంధ్ర రాష్ట్రంలో ఎంతటి గౌరవం ఉందో దేశానికే అర్థమవుతుందన్నారు. ఎన్నికల సమయంలో దళితులపై ప్రేమ చూపించిన నాటి చంద్రబాబు నేడు ముఖ్యమంత్రిగా ఉండి కూడా ఈ సంఘటనపై నోరు ఎందుకు మెదపలేదో దళిత ప్రజలు గ్రహించాలన్నారు.ఈ కూటమి ప్రభుత్వంలో ప్రతిచోట దళితవాడల మీద దాడులు జరుగుతున్నాయి. వెలివేతలు జరుగుతున్నాయి,దళిత మహిళల మానప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి అయినా ఈ ప్రభుత్వానికి ఇవేవి కనపడటం లేదా అని ప్రశ్నించారు.ఈ ప్రభుత్వానికి దళితులంటే చిన్నచూపని ఇటీవల జరిగిన ఘటనలే దీనికి ఉదాహరణగా చెప్పవచ్చన్నారు.ఇప్పటికైనా దళితులపై చంద్రబాబుకు ప్రేమ ఉంటే దాడులు, బహిష్కరణలు అరికట్టి బాధ్యులపై చర్యలు తీసుకొని అన్ని వర్గాల ప్రజలతో సమానంగా దళితులను కూడా అభివృద్ధి చేయాలని లేకపోతే ఈ ప్రభుత్వం దళిత ద్రోహి ప్రభుత్వంగా నిలిచిపోతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.

## 591 మార్కులు సాధించిన కుడితి విద్యార్థిని షేక్ నే హెూఫర్వాత్



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

మండలంలోని కుడితిపాలెం గ్రామానికి చెందినషేక్ నేహా ఫర్హాత్

ముదివర్తి పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో600కు 591 మార్కులు పొంది స్కూల్ టాపర్ గా నిలిచింది .తమ గ్రామానికి విలువ పెంచిన బాలికకు పాఠశాల యాజమాన్యానికి గ్రామస్తులు హర్షం విడిపించారు




- విచ్చలవిడిగా వైద్యం చేస్తూ డబ్బులు దండుకుంటున్న డాక్టర్స్
- తమదాక ఎవరూ రారనే ధీమాతో
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న నకిలీ డాక్టర్లు
- వచ్చీరాని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం




స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 23

చెవి,ముక్కు,గొంతుకు సంబంధించి వ్యాధుల నిర్ధారణగాని వైద్యం గాని సర్జరీలు కానీ చేయాలంటే ఎమ్ ఎస్ ఈ ఎన్ టి లేదా ఎంబీబీఎస్ డిఎల్ఓ లాంటి క్వాలిఫై డాక్టర్లు మాత్రమే 100 శాతం అర్హులు. అయినా సూర్యాపేట జిల్లాలో యదేచ్ఛగా ఎలాంటి పర్మిషన్లు లేకుండా ధనార్జనే ధ్యేయంగా 100 శాతం గ్యారెంటీ వైద్యం అంటూ నకిలీ డాక్టర్లు వైద్యం చేస్తుంటే కనీసం మండల స్థాయిలో వైద్యాధికారులు న్నా,జిల్లా స్థాయి అధికారులు ఎన్నోసార్లు అటువైపుగా వెళ్లి ఆర్ఎంపి శ్రీ రామ ప్రథమ చికిత్స కేంద్రం,శ్రీ కేర్ నకిలీ ఎండి బోర్డు పెట్టి సతీష్ మెడికల్ ఆధ్వర్యంలో నడిపిన కేంద్రాలను తనిఖీ చేసి సీజ్ చేయడం జరిగింది.ఈ ఫోటో ఫ్లెక్సీలను చూసి డిఎంహెచ్ఓ,డిప్యూటీ డి ఎంహెచ్ వో లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వెంటనే అట్టి క్లినిక్ ల ను సీజ్ చేయవచ్చు.వీరిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి వారిపై కేసులు నమోదు చేసిన సంఘటనలు చాలా ఉన్నాయి.వీరికి ఎటువంటి వైద్య అర్హత మరియు సర్టిఫికెట్లు కూడా లేవు.అన్ని తెలిసిన సూర్యాపేట జిల్లా లో అధికారులు మాత్రం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు హుజూర్ నగర్ కోదాడ సూర్యాపేట నియోజకవర్గాలలో మరియు మేళ్లచెర్వు మండల కేంద్రంలో హుజూర్ నగర్,కోదాడ సూర్యాపేటలో ఇలాంటివారు ఫ్లెక్సీలు పెట్టుకొని ప్రజలను మోసం చేస్తూ అశాస్త్రీయమైన వైద్యాలు తెలిసి తెలియని వైద్యాలు చేస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారు.వీరికి ఆర్.ఎం.పి సంఘాలలో గాని ఐఎంఏ సంఘాలలో కానీ ఎటువంటి సభ్యత్వం ఉండదు ఇవ్వరు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కానీ తెలంగాణమెడికల్ కౌన్సిల్ కానీ వీరికి ఎటువంటి సర్టిఫికెట్లు జారీ చేయదు.వీరు పూర్తిగా దొంగ డాక్టర్లు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే రకం. ఇలాంటివారు వైద్యం చేస్తూ ప్రజలను దోచుకుంటుంటే వైద్యశాఖ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది ఖమ్మం జిల్లాలో హాస్పిటల్స్ సీఎం రిలీఫ్ ఫండ్ కు తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి ప్రభుత్వ ధనాన్ని దోచుకునేలా ప్రేరేపించారని చర్యలు తీసుకున్నారు కానీ ప్రజల ప్రాణాలతో చెలగాలని ఆడుతున్న నకిలీ డాక్టర్లు ఎందరో స్వయంగా బోర్డులు పెట్టి మరి వైద్యం చేస్తూ కోట్లకు పడగెత్తుతుంటే ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకపోవడం జిల్లా వైద్యాధికారుల నిర్లక్ష్యం కాదా వీరి వద్దకు జిల్లాలు దాటి మరి వైద్యం చేయించుకోవ డానికి వస్తుంటే వారి ప్రాణాలు నకిలీ వైద్యుల చేతులో పెట్టి లక్షలు పోసి చివరికి నాణ్యమైన వైద్యం అందకపోవడం చివరికి ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.ఆర్ఎంపీలు వైద్యం చేస్తుంటే వాటిని సీజ్ మరల సీజ్ చేసిన చోటే మళ్లీ మళ్లీ వారే వైద్యం అందించటం సూర్యాపేట జిల్లాలో పరిపాటిగా మారింది.ఇప్పటికైనా సూర్యాపేట జిల్లాలోని వైద్యాధికారులు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేసి నకిలీ డాక్టర్ల పై వెనువెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడం చాలా అవసరం, ఎందుకంటే ఇది విద్యార్థుల ఆరోగ్యం, శ్రేయస్సు మరియు అభ్యాస వాతావరణాన్ని మెరుగుపరుస్తుందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవగనగర్ ప్రభుత్వ ఉర్దూ పాఠశాల పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా మరియు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఆపవచ్చుఅని అన్నారు.పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు బడి పరిసర ప్రాంతాల్లో చెత్తా చెదారం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవా లన్నారు.విద్యార్థులకు మౌలిక వసతుల గురించి ఆరా తీసి పరిశీలించారు.ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు దీవెన ఆదిలక్ష్మి షహనాజ్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,చైర్మన్ ప్రవీణ్ కుమార్ అంగన్వాడీ టీచర్ షేక్ చాంద్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ




కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా బుధవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగ నగర్ ప్రభుత్వ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసుకుని ఆరవ తరగతిలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం క్రింద గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, కె ఎస్ ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఐదవ తరగతి విద్యార్థులంతా రాబోయే విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో చేరి విద్యను కొనసాగించాలని తెలిపారు.మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ప్రభుత్వాలు,స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని విద్యార్థులు అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్,చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బంగారు బాల్యం,బడికిపోదాం రా కార్యక్రమాల ద్వారా విద్యార్థులను ప్రోత్సహించి,తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సహకారంతో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండేవిధంగా,డ్రాపౌట్ లేకుండా చూడటానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు దీవెన,ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి,షహనాజ్,విద్యా కమిటి చైర్మన్ షేక్ కాసులు, బంగారు బాల్యం కమిటి సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్,అంగన్వాడీ టీచర్ షేక్ చాషీద్ బేగం, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దాడిలో మృతి చెందిన భారత పౌరులకు జనసేన పార్టీ సంతాపం




వెంకటాచలం స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గం లోని సర్వేపల్లి హెడ్ క్వార్టర్ నందు బుధవారంప్రాణాలు కోల్పోయిన భారత పౌరులకి కొవ్వొత్తులతో సంతాపం తెలియజేయడం జరిగిందిఉన్మాదులైన ఉగ్రవాదులు భారత దేశ సరిహద్దుల్లో ఉన్న భారత సైనికులను ధైర్యంగా నేరుగా ఎదుర్కోలేక వీరులైన భారతీయ సైన్యం యొక్క దుస్తులను ధరించి ముసుగులో వచ్చి అమాయకులైన యాత్రికులని కాల్చి చంపడం హేయమైన చర్య దీనిని ఖండిస్తూ ఇటువంటి ఉన్మాదులని భారత సైన్యం చీల్చి చెండాడుతుందని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రాణాలను కోల్పోయిన వారికి ఆత్మ శాంతి కలగాలని వారి కుటుంబాలకి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుతూ ఈ విషయం తెలిసిన వెంటనే మా అధినేత జనసేనాని పవన్ కళ్యాణ్ గారు తల్లడిల్లి కన్నీటి పర్యంతం అయినటువంటి పరిస్థితి నేడు ఆయన పిలుపుమేరకు రెండు తెలుగు రాష్ట్రాలనే కాదు యావత్ భారతదేశం మొత్తం కూడా ఈ ఘటన నీ జీర్ణించుకోలేకపో యినటువంటి పరిస్థితి ఈ మతోన్మాదులు ఉన్మాదాన్ని భారతదేశం అణచివేస్తుంది.ఈ కార్యక్రమంలో పినిశెట్టి మల్లికార్జున్ సందూరి శ్రీహరి చల్లా చెంచయ్య, మణి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం అశోక్ సుమన్ కిరణ్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# అపోలో యూరో లేజర్ సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి.




పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్

స్వర్ణసాగరం తవణంపల్లి మండలం ఏప్రిల్-23

అపోలో హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి స్వగ్రామమైన అరగొండలో ప్రజల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన యూరో లేజర్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ తెలిపారు. మూత్రపిండాల్లోని రాళ్లను అధునాతన పద్ధతుల్లో తొలగించేందుకు అరగొండ అపోలో ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన అత్యాధునిక యూరో లేజర్ సేవలను ఎమ్మెల్యే మురళీమోహన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలుకు అరగొండ అపోలో ఆసుపత్రిలోని మూత్రపిండాల్లో రాళ్ళను తొలగించేందుకు అత్యాధునిక యూరో లేజర్ సేవలను ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే అపోలో ఆసుపత్రి సేవలను మరింత విస్తరింపజేసి నియోజకవర్గం ప్రజలకు సేవ చేయాలని అందుకు తన వంతు సహకారం అందిస్తానని మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి జనరల్ మేనేజర్ డాక్టర్ వినోద్ మాట్లాడుతూ అమెరికా యూరప్ దేశాల్లో అందుబాటులో ఉండే అత్యాధునిక యూరో లేజర్ సేవలను మొట్టమొదటిసారిగా అపోలో చైర్మన్ ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు ఆయన స్వగ్రామమైన అరగొండలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సేవలో ప్రారంభించిన మొదటి రోజే పది మంది రోగులకు విజయవంతంగా శస్త్ర చికిత్సలను నిర్వహించినట్లు తెలిపారు. అలాగే రానున్న ఆరు నెలల కాలంలో ఆసుపత్రిలో రోగులకు అవసరమైన అన్ని విభాగాలను అందుబాటులోకి తీసుకొస్తూ ప్రజలకు సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. అపోలో ఆసుపత్రి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు అలాగే ఆసుపత్రి ఏవో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అపోలో ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన యూరో లేజర్ సేవలను అరగొండ పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యూరో సర్జన్ డాక్టర్ శంకర్, మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ శ్రీధర్, ఆస్పత్రి వైద్యులు జ్యోత్స్న, రేష్మ, పిఆర్ఓ కమ్రుద్దీన్ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# పున్నూరు చెరువుకు పూర్వ వైభవం



టిడిపి నేత మాజీ సర్పంచ్ చెంచు కిషోర్ యాదవ్

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

మండలంలోని పున్నూరుగ్రామానికి చెందిన క్రమశిక్షణ గల నేత మాజీ సర్పంచ్ గా అధికారం ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజాక్షేత్రంలో పనిచేస్తూ ప్రస్తుతం కూటమిపాలన ద్వారా తమ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పొన్నబోయిన చెంచు కిషోర్ బాబు నిరంతర కృషి చేస్తున్నారు .ఇందులో భాగంగా తమ గ్రామ చెరువును సుందర నందనవనంగాతీర్చిదిద్దే క్రమంలో ముందుకు పోతున్నారు.బుధవారం కిషోర్ యాదవ్ పాత్రికేయ మిత్రులతో మాట్లాడారు మాట్లాడారు.కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్థానిక నేతలు దువ్వూరు కళ్యాణ రెడ్డికోదూరు కమలాకర్ రెడ్డిపూర్తి సహాయ సహకారాలతో చెరువునుఆధునికరించేందుకు కావలసిన పనులను ప్రారంభించినట్లు తెలిపారు.ఇందుకోసం రహదారి మార్గం పటిష్ట పరుస్తున్నామని తెలిపారు ప్రజలు నిత్యం ఈ ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాలినడక చేస్తూ ఆహ్లాదకరంగా గడిపేందుకుతీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారుతాము అడిగిన వెంటనే శాసనసభ్యురాలుప్రశాంతరెడ్డికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిఈ ప్రాంత నేతలు దువ్వూరు కళ్యాణ రెడ్డి కోదూరు కమలాకర్ రెడ్డి గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు మొత్తం మీద పున్నూరుచెరువుకు మహర్దశ పట్టనుంది

# కాలా సందేశ్ జైన్, మున్నా కుటుంబ సభ్యులను పరామర్శ

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మధన్ లోయా..

స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 23



డోర్నకల్ పట్టణానికి చెందిన యువ వ్యాపారవేత్త కాలా సందేశ్ జైన్, (మున్నా) ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో, మృతి చెంద డంతో, విషయం తెలుసుకున్న మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, మధన్ లోయా. వ్యాపారస్తులతో కలిసి, సందేశ్ జైన్, చిత్రపటానికి నివాళులర్పించారు.. మృతికి గల కారణాలను కుటుంబం సభ్యులను అడిగి తెలుసుకోని విచారణ వ్యక్తం చేశారు.. సందేశ్ జైన్, కుమారుని చూసి, భావోద్వేగనికి గురయ్యారు.. సందేశ్ జైన్, పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు..ఈ కార్యక్రమంలో, డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్, పట్నీ మన్యు, గోవింద్, రాజేష్, పోన్నం, సుశీల్ కుమార్ జైన్, తదితరులు పాల్గొన్నారు..

# పాఠశాలకు చేరిన విద్యార్థులు



పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 23.

ఎన్ రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా బుధవారం చెంబెడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులను అదే గ్రామంలో ఉన్న మరో పాఠశాలలో చేర్పించారు. పాఠశాలలోని1, 4, 5 తరగతులలో ఎంపీపీ ఎస్ చెంబెడు నందు చేరిన విద్యార్థులను ఎం ఈ ఓ శంకరయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఉపాధ్యాయులు గున్నమ్మ, రమేష్ బాబు మరియు అంగన్వాడీ టీచర్ సుజాత విద్యార్థులను అభినందించారు.

## కారణి మిట్ట పాఠశాల అభివృద్ధికి తోడ్పడతా- టీచర్ మేఘనాథ్..



### తల్లిదండ్రులు పిల్లలని ప్రతిరోజు స్కూలుకు పంపండి - ఎంఈఓ లు రవి నాయుడు, సుబ్రహ్మణ్యం.

బుచ్చినాయుడు కండ్రిగ స్వర్ణసాగరం ఏప్రిల్ 23.

బుచ్చినాయుడు కండ్రిగ మండలం కారణిమిట్ట గ్రామ పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి సరస్వతి పూజను నిర్వహించారు. పూజ అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుత వరదయ్యపాలెం జడ్పీహెచ్ఎస్ ఫిజిక్స్ టీచర్ కందేరి మేఘనాథ్ ప్రతి తరగతి నుండి మెరుగైన విద్యార్థులను ఎంపిక చేసి వాళ్లకి ఎంఈఓ1 రవీంద్ర నాయుడు, ఎంఈఓ 2 ముని సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు, అలాగే మెరుగైన అటెండెన్స్ కలిగిన విద్యార్థులకు కూడా బహుమతులను, ఐదవ తరగతి చదువుతున్న మొత్తం 21 మంది పిల్లలకు ప్యాడ్లు బహుమతిగా ఇచ్చారు.ఈ సందర్భంగా మేఘనాథ్ మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజు చక్కగా బడికి వచ్చి చదువుకోవాలని ప్రభుత్వం వారికి కల్పిస్తున్న వసతులను సద్వినియోగపరుచుకోవాల ని,పిల్లలు 5వ తరగతి వరకు చదివి బడి మానేస్తున్నారు అలా కాకుండా పిల్లలందరూ ఉన్నత చదువులు చదివించేలాగా చూడాలని పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఇకనుంచి ప్రతి సంవత్సరం ఇదే విధంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తానని, పూర్వ విద్యార్థుల సంఘాన్ని ఏర్పాటు చేసి పాఠశాలకి ఏ అవసరం ఉన్న చేయడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారణి మిట్ట సర్పంచ్ శ్రీ కందేరి పద్మ మునికృష్ణమనాయుడు, కార్తీక్ నాయుడు, మండల ఐటీడీపీ అధ్యక్షుడు రమేష్, పాఠశాల చైర్మన్ మహేష్,హరిబాబు, భాస్కర్, మరియు తల్లిదండ్రులు గ్రామస్తులు, మరియు ఉపాధ్యాయుని బృందం పాల్గొన్నారు...

## 10 వ తరగతి ఫలితాల్లో 567 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచిన ఎన్ చైత్ర



అమరాపురం స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

అమరాపురం మండలం కే శివరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో విజయ ప్రభంజనాన్ని కొనసాగించారు. 2025 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాలు వెల్లడయ్యాయి. ఇందులో పాఠశాల పదవ తరగతి ఫలితాల చరిత్రలో మొట్టమొదటిసారిగా అద్భుతమైన మార్కులతో ఎన్ చైత్ర 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి ఆ పాఠశాల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. పాఠశాల స్థాయిలో ఎన్ చైత్ర 567 మార్కులతో ప్రథమ స్థానాన్ని, పి రంగస్వామి 537 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, బి దిలీప్ 441 మార్కులతో తృతీయ స్థానాన్ని సొంతం చేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ అఖండ విజయాన్ని సాధించడం మా పాఠశాలకు గర్వకారణం అని పాఠశాల యాజమాన్య కమిటీ అభినందించింది. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో, అంకితభావం గల అనుభవజ్ఞులైన సిబ్బందిని కలిగి ఉండటం మా పాఠశాల బలమని , ఈ స్థాయి విజయం సాధించడం మా విద్యార్థుల సామర్థ్యానికి ప్రతీక అని మా పాఠశాల నందు 41 మంది విద్యార్థులకు గాను 24 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్ కొనియాడారు. ప్రభుత్వ పాఠశాల అంటే ఒక నమ్మకమని, అది ఈ ఫలితాలతో వెల్లడైందని విద్యార్థి తల్లిదండ్రులు హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి , ఈ లక్ష్మమ్మ తెలిపారు. ఇదంతా అనుభవజ్ఞులైన సిబ్బంది వల్లే సాధ్యమైందని విజేతల తల్లిదండ్రులు తెలిపారు. ఇంతటి గొప్ప ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు , గ్రామస్తులు ,పూర్వ విద్యార్థులు కొనియాడారు.

## గోవిందరెడ్డి పార్తివదేహానికి నివాళులర్పించిన ఈరలక్కప్ప



మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

మండల కేంద్రంలోని ఆర్ అనంతపురం పంచాయతీ పెద్దపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ చలపతి రెడ్డి తండ్రి గోవిందరెడ్డి గత కొన్ని రోజులు నుండి అనారోగ్య కారణాల వలన ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగినది. ఈ విషయాన్ని తెలుసుకున్న మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప తన స్వగ్రామమైన పెద్దపల్లి గ్రామానికి వెళ్లి గోవిందరెడ్డి పార్తివదేవానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, సర్పంచ్ శివ గంగప్ప, ఎంపిటిసి హనుమంత్రాయప్ప, బాబిరెడ్డి, నాగేంద్ర తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## స్టేట్ 3వ ర్యాంక్ సాధించిన ఎస్ మోహిత్



శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం:

ఏప్రిల్ (23) పదవ తరగతి ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ 3వ ర్యాంకుగా ఎస్ మోహిత్ సాధించాడు . ఈ ఫలితం దక్కడంతో అతను కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తపరుస్తూ , సంబరాలు జరుపుకున్నారు.ఇతని స్వగ్రామం చిత్తూరు. సెల్వరాజ్ కుమారుడైన ఎస్ మోహిత్కు స్వగ్రామం నుంచే కాక,జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో మోహిత్ కు అభినందనలు ఇల్లువెత్తాయి. మోహిత్ చిత్తూరు జిల్లా టాపర్గా నిలిచాడు.'

## శ్రీసిటీని సందర్శించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్





### - గుప్తా ఆక్సిజన్ పరిశ్రమకు భూమిపూజ
### - పరిశ్రమ ప్రతినిధులతో సమావేశం
### - శ్రీసిటీ ప్రగతి, మౌళిక సదుపాయాలు, హరిత కార్యక్రమాలపై ప్రశంస

శ్రీసిటీ,స్వర్ణ సాగరం ఏప్రిల్ 23, 2025:

రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బుధవారం శ్రీసిటీని సందర్శించారు. సాదర స్వాగతం పలికిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీ ప్రపంచ శ్రేణి మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక ప్రగతిని వివరి ంచారు. శ్రీసిటీ పరిశ్రమలలో మధ్య, చిన్న తరహా పరిశ్రమల (MSME) శాతం ఎక్కువగా ఉందన్న ఆయన, ఉపాధి కల్పన, ఆవిష్కరణలు, సరఫరా గొలుసుతో పాటు మంచి పర్యావరణ వ్యవస్థ సృష్టికి ఇది దోహదం చేస్తో ందన్నారు. ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్ విడిభాగాలు, ఇంజనీరి ంగ్ వస్తు వులు, FMCG, ఆహార పదార్థాలతో సహా శ్రీసిటీలో తయాం య్యే విస్తృత శ్రేణి ఉత్పత్తుల ప్రదర్శనను మంత్రి తిలకిం చారు.

'గుప్తా ఆక్సిజన్' పరిశ్రమకు శంకుస్థాపన..MSME కేటగిరికి చెందిన నూతన పరిశ్రమ గుప్తా ఆక్సిజన్ ప్రైవేట్ లిమిటెడ్ శంకుస్థాపన కార్యక్రమంలో శ్రీసిటీ ఎండీతో కలసి మంత్రి పాల్గొన్నారు. ఆ సంస్థ MD & CEO ఆనంద్ గుప్తా వారికి స్వాగతం పలికారు. శ్రీసిటీ వృద్ధిలో మరో ముందడుగుగా పేర్కొన్న మంత్రి, పరిశ్రమ యాజమాన్యానికి శుభాకా ంక్షలు తెలిపారు.

శ్రీసిటీ పారి శామిక పర్యావరణ వ్యవస్థను ఈ కంపెనీ మరింత సుసంపన్నం చేస్తుందని డాక్టర్ సన్నారెడ్డి వ్యాఖ్యానిం చారు.40 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్న ఈ పరిశ్రమ 2025 అక్టోబర్ నాటికి ఉత్పత్తులు ప్రారం చించనుంది. 'డ్యూగ్యాస్' పేరిట పారిశ్రామిక గ్యాస్ ను ఇది తయారు చేస్తుంది, ఏసీ, ఆటోమోటివ్ రంగాలకు గ్యాస్ సరఫరా చేస్తుంది. ప్రస్తుతం దీని కస్టమర్ల జాబితాలో గోద్రెజ్, బ్లూస్టార్, వర్ల్‌పూల్ మరియు ఇండియన్ రైల్వేలు ఉన్నాయి. అనంతరం శ్రీసిటీ పరిసరాల్లో మంత్రి పర్య టించారు. ఎవర్టన్ టీ పరిశ్రమను సందర్శించారు. 90 శాతం పైగా స్థానిక గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పిస్తున్న ఈ MSME పరిశ్రమ, మహిళా సాధికారత, సమ్మిళిత వృ ద్ధికి చక్కని నమూనాగా ఆయన కొనియాడారు.

ప్రణాళికాబద్ధ అభివృద్ధికి అద్భుత నమూనా 'శ్రీసిటీ'.. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి శ్రీసిటీ ఒక మంచి నమూనాగా మంత్రి అభివర్ణించారు. పర్యటనలో భాగంగా శ్రీసిటీలో పరిశ్రమల సీఈఓ ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక కేంద్రంగా శ్రీసిటీ పనితీరును ప్రశంసించారు. పెట్టుబడిదారులకు అనుకూ లమైన పర్యావరణ వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేసిన డాక్టర్ సన్నారెడ్డిని ఆయన అభినందించారు.ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు దార్శనికత, నేతృత్వంలో పీ4, విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్రం పయనం సాగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇందులో MSMEల వృద్ధి ప్రధాన భాగం అన్నారు. నియోజకవర్గానికి ఒక MSME పార్క్ ఏర్పాటు, ఇంటికో పారిశ్రామికవేత్త తయారీ ముఖ్యమంత్రి విజన్ లో భాగమన్నారు. ఈ లక్ష్యంలో అందరూ భాగస్వామ్యులు కావా లని కోరారు. నూతన పారిశ్రామిక విధానంలో సమతుల్య వృద్ధి, అంకుర సంస్థలకు మద్దతు, నైపుణ్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఉందన్నారు. MSME ప్రచారంపై ప్రస్తావిస్తూ, వెండర్ మరియు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను ప్రారంభించాలని పరిశ్రమ ప్రతినిధులను కోరారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రముఖ పారిశ్రామిక రాష్ట్రంగా మార్చడానికి సూచనలను ఆహ్వానించిన మంత్రి, పరిశ్రమల ప్రతినిధులతో పరస్పర చర్చల ద్వారా అభిప్రాయాలను పంచుకున్నారు. వారి పలు ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. గ్రీన్ ఇండస్ట్రియల్ జోన్ హోదా కారణంగా శ్రీసిటీలో కొన్ని పారిశ్రామిక కార్యకలాపాలను నిర్వహించలేకున్నామని, వీటి కోసం శ్రీసి టీకి సమీపంలో ప్రత్యేక MSME పార్కును ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కొందరు ప్రతినిధులు మంత్రికి విన్నవించారు. శ్రీసిటీ పర్యటన పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ సన్నారెడ్డి, ఈ తరహా సందర్శనలు రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని మరింత ప్రోత్సహిస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎంఈ ఇండియా) ప్రెసిడెంట్ ఏపీకే రెడ్డి, తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు హాజరయ్యారు.MSME కార్పొరేషన్ సీఈఓ విశ్వ మనోహరన్, సత్యవేడు ఎమ్మెల్యే కె.ఆదిమూలం, ప్రిన్సిపల్ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ ఎం.శ్రీని వాస శంకర ప్రసాద్, గ్లోబల్ ఫోరమ్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ రాంనాథ్ వెలమాటి, సీనియర్ అధికారులు మంత్రి పర్యటనలో పాల్గొన్నారు.





## రన్నింగ్ సిబ్బందికి సురక్షితమైన పని పరిస్థితులను కల్పించడానికి మెరుగైన సౌకర్యాలు ఏర్పాటుచేసిన డోర్నకల్ రన్నింగ్ రూమ్

### దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్ డోర్నకల్ క్రూ బుకింగ్ లాబీ & రన్నింగ్ రూమ్‌కు మీడియా టూర్.

స్వర్ణసాగరం డోర్నకల్ ఏప్రిల్ 23

డోర్నకల్ రైల్వే స్టేషన్‌లోని క్రూ బుకింగ్ లాబీ % రన్నింగ్ రూమ్‌లో రన్నింగ్ స్టాఫ్‌కు అందించే సౌకర్యాల పై వివరించేందుకై సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే గైడెడ్ మీడియా టూర్ నిర్వహించింది .దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్ ఈరోజు అనగా ఏప్రిల్ 23, 2025న డోర్నకల్ జంక్షన్ రైల్వే స్టేషన్‌లోని క్రూ బుకింగ్ లాబీ % రన్నింగ్ రూమ్‌లో లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు మరియు రైలు మేనేజర్లు (రన్నింగ్ స్టాఫ్) కు అందిస్తున్న సౌకర్యాలు మరియు వసతుల గురించి మీడియాకు వివరించడానికి గైడెడ్ మీడియా టూర్‌ని నిర్వహించింది. ఈ మీడియా టూర్‌లో సికింద్రాబాద్ డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఆపరేషన్స్) శ్రీ గోపాల కృష్ణన్ , సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/టి.ఆర్.ఎస్. శ్రీ కోసూరు చైతన్య, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ , శ్రీ దినకర్ ప్రణీత్ మరియు డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీ చరణ్ నాయక్, డి ఆర్ యు సి సి మెంబర్ ఎండి ఖాదర్, పాల్గొన్నారు. ముఖ్యాంశాలుభారతీయ రైల్వేలలో రైళ్ల కార్యకలాపాలలో పాల్గొనే ఫ్రంట్‌లైన్ లోకో పైలట్లు, ట్రైన్ మేనేజర్ లు మరియు అసిస్టెంట్ లోకో పైలట్లు, రైళ్లను సురక్షితంగా మరియు సమయపాలనతో నడపడంలో కీలక పాత్ర పోషిస్తారు. వారి ఉద్యోగాలకు నిరంతరం అప్రమత్తత మరియు మానసిక అప్రమత్తత అవసరం. భారతీయ రైల్వేలు వారికి ఉన్నత ప్రమాణాలు నెలకొల్పి వాటిని నిర్వహి చడానికి ఒక నిర్మాణాత్మక వ్యవస్థను ఏర్పాటుచేసింది తద్వారా సిబ్బందికి మరొక విధికి కేటాయించే ముందు తగినంత విశ్రాంతి తీసుకోవ డానికి అవకాశమిస్తుంది. రోడ్డు డ్రైవర్ల మాదిరిగా కాకుం డా, రైల్వే సిబ్బంది నిర్ధారిత పని "బీట్‌ల"లో పనిచేస్తారు మరియు ట్రిప్ పూర్తి చేసిన తర్వాత మరియు వారి హెూమ్ స్టేషన్‌కు తిరిగి వచ్చే ముందు నియమించబడిన రన్నింగ్ రూమ్‌లలో విశ్రాంతి తీసుకోవాలి. తగినంత విశ్రాంతి కేవలం అవసరం మాత్రమే కాదు – ఇది భద్రతాపరమైన ఆవశ్యకత.



దక్షిణ మధ్య రైల్వేలో ఒక ప్రధాన సౌకర్యం

దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని డోర్నకల్ జంక్షన్‌లో ఉన్న డోర్నకల్ రన్నింగ్ రూమ్ అటువంటి ఆదర్శవంతమైన సౌకర్యాన్ని అందిస్తుంది. 52 పడకల ఈ రన్నింగ్ రూమ్ డివిజన్‌లోనే అతిపెద్దది మరియు దీనిని ప్రతిరోజూ ఉపయోగించే 75 మందికి పైగా రన్నింగ్ సిబ్బందికి కీలకమైన విశ్రాంతి వేదికగా పనిచేస్తుంది.

ముఖ్య లక్షణాలు:

ఎయిర్ కండిషన్డ్ గదులు: రెండు పడకల ఎయిర్ కండిషన్డ్ గదులు వ్యక్తిగత సౌకర్యాన్ని అందిస్తూ సిబ్బందికి అసౌకర్యం కలుగకుండా అవాంతరాలను తగ్గిస్తాయి.

ప్రత్యేక మహిళా వసతి: ప్రత్యేక వసతి వలన మహిళా సిబ్బందికి భద్రత మరియు సౌకర్యాన్ని అందజేస్తుంది.

వెల్నెస్ సౌకర్యాలు: సిబ్బంది మానసిక మరియు శారీరక శ్రేయస్సుకు దోహదం చేసే యోగా గది, వినోదం మరియు రీడింగ్ రూమ్ మరియు పచ్చదనంతో కూడుకున్న పార్కును ఏర్పాటుచేయబడినాయి.

పోషకాలతో కూడిన ఇంటి భోజనం: స్థానిక అభిరుచులకు మరియు పోషక అవసరాలకు అనుగుణంగా పరిశుభ్రమైన భోజనాలు ఏర్పాటు చేయడానికై వంటగది మరియు హౌస్ కీపింగ్ సిబ్బందికి ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ ధృవీకరణ మరియు క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు చేయబడుతాయి.

## వివాహ వేడుకల్లో టిడిపి నేతలు



పెళ్ళకూరు స్వర్ణసాగరం ఏప్రిల్23.

మండలంలోని చింతపూడి పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వెనుంబాక రాము సోదరుడు హరికృష్ణ వివాహ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం జరిగిన ఈ వివాహ వేడుకల్లో పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, స్వర్ణముఖి సిస్టం ఆయకట్టు చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, పార్టీ సీనియర్ నాయకులు రాజారెడ్డి, వేణు రెడ్డి, శేఖర్ నాయుడు, హరి నాయుడు, పరుశురాం, ప్రసాద్ నాయుడు, యుగంధర్, సిద్ధులు నాయుడు, మదన్ నాయుడు, కృష్ణమ నాయుడు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిలుకూరు దోష హి దర్గా భూమి మింగేసారా?

### కూటమి ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగునా అని పడి కాపులు

### కనుమరుగైన దర్గా ఇనాం భూములు గుర్తించండి అయ్యా..! ముతవల్లి

స్వర్ణసాగరం చిల్లకూరు/సూళ్లూరుపేట ఏప్రిల్ 23:



854లో ఈ దర్గాకు నాటి పాలకులు ఇనాం క్రింద కొంత భూమిని కేటాయించడం జరిగింది.ఈ దర్గా వద్దా మొక్కులు మొక్కుకుంటే కొంతకాలంలోనే ఆ సమస్యలు పరిష్కారం ప్రత్యామ్నాయం దొరుకుతుందని భక్తుల నమ్మకంతో నాటి బ్రిటిష్ పాలనలో దర్గా అభివృద్ధి కొరకు వాక్ఫ్ కు కొంత భూమిను ప్రకటించారు.అంతేకాక ఇక్కడ రొట్టెల పండుగకు విశేష స్పందనతో భక్తుల తాకిడి ఉంటుంది.నానాటికి భక్తులు పెరుగుతుండడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ఈ దర్గా ఆస్తులను వాక్ఫ్ అనుసంధానం చేసి అభివృద్ధి చేయాలని నాటి బ్రిటిషర్లు వాక్ఫ్ బోర్డుకు అందచేశారు. చిలకూరు తిరుపతి జిల్లా గూడూరులో చిలకూరు గ్రామంలో సయ్యద్ అహ్మద్ షా సయ్యద్ మహమ్మద్ షా పేర్లతో దర్గాకు వెలసి ఉంది.ఈ దర్గాకు ప్రాచీన కాలం దుర్గాకు ప్రత్యేక విశిష్టవుంది.ఇక్కడ భక్తులు కోరికలు కోరుకుంటే తమ కోరికలు నెరవేతాయని నమ్మకంతో దర్గాను దర్శించుకుంటున్నారు.గత కొంతకాలం క్రితం ఈ దర్గాకు సంబంధించిన వాక్ఫ్ ఆస్తులు కనుమరుగైపోయాయని వాక్ఫ్ ముతవల్లి ఆరోపించారు. 1854లో బ్రిటిష్ పాలకులు మరియు కొందరి భక్తుల దర్గా కొరకు ఇనాం క్రింద ప్రకటించిన భూములను 1965 సం లో వాక్ఫ్ బోర్డుకు జోడించారు.నాటి నుండి ఇప్పటివరకు దర్గా అభివృద్ధి కొరకు వాక్ఫ్ బోర్డునుండి అభివృద్ధి కొరకు ఎలాంటి సహాయ సహకారాలు అందకపోవడం మరియు దర్గాను అభివృద్ధి చేయకపోవడంతో ముత్తవల్లి తన సొంత కష్టార్జితంతో దర్గా వచ్చే భక్తుల చందాలతో అభివృద్ధి చేసేందుకు పూనుకున్నారు.ప్రతి ఏటా మొహరం మాసం అనంతరం రొట్టెల పండుగను ఘనంగా జరుగుతుంది.ప్రతి ఏటా రొట్టెల పండుగకు హాజరయ్యే భక్తులు దర్గాకు అందజేసే చందాల ద్వారా అభివృద్ధి చేసేందుకు పూనుకున్న ముతవల్లికు వాక్ఫ్ బోర్డు నుండి ఎలాంటి సహాయసహకారం లభించట్లేదని వాపోతున్న దర్గా ముతవల్లి.అభివృద్ధి చేసే క్రమంలోక్రమంలో దర్గాకు సంబంధించిన 6 ఎకరాల 20 సెంట్లు భూమి వెలిసి ఉంది అందులో మరో 8 సెంట్లు భూమిను ఓ భక్తుడు దర్గా కొరకు ఇనాం క్రింద అందజేశారు అది అశురుఖానా మరియు ముసఫర్ ఖానా నిర్మించుట కొరకు ప్రకటించారు.ప్రస్తుత ప్రభుత్వ రికార్డుల్లో ఉండాల్సిన6 ఎకరాల 28 సెంట్లు దర్గాకు సంబంధించిన భూమి ప్రస్తుతం 28 సెంట్లు మాత్రమే అధికారులు కనబరచివున్నారని దర్గా మూతవల్లి తెలిపారు.6 ఎకరాలు కబ్జాకి గురైందని సదరు భూమిను ఆక్రమించిన కబ్జాదారులను ప్రశ్నిస్తే కబ్జారాయుడులు ముతవల్లి కుటుంబాని భయభ్రాంతులకు గురిచేసి ప్రాణహాని తలపెడుతున్నారని ముతవల్లి వాపోయారు.వాక్ఫ్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేకపోవడంతో.ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూత తిరిగిన ఫలితం లేకపోవడంతో భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వాక్ఫ్ అధికారులు వ్యవహరిస్తున్నారని మతవల్లి వాపోతున్నరు.28 సెంట్లు భూమిను మాత్రమే అధికారులు కనబరిచివున్నరుని దర్గా మూతవలి వాపోతున్నారు.ఈ కూటమి పాలనలోనైనా పాలకులు స్పందించి దర్గాకు మరియు భక్తులకు న్యాయం చేస్తారేమో అని పడికాపులు కాస్తున్న దర్గా ముతవల్లి మరియు భక్తులు.

# భూ భారతి చట్టం తో రైతులకి బహుళ ప్రయోజనాలు.





### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 23

రైతులకి బహుళ ప్రయోజనాలు చేకూర్చేలా భూ భారతి చట్టం రూపొదించారాని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం వి ఆర్ ఎస్ పంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి చట్టం -2025 పై అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన భూభారతి చట్టం 2025 ద్వారా రైతులకు సులభతరమైన, న్యాయమైన సేవలు అందుతాయని అన్నారు.ఈ చట్టంలో ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తమ సమస్యను దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని వివిధ స్థాయిలలో నిర్ణీత సమయాలలో దరఖాస్తులను క్షేత్రస్థాయి లో పరిశీలించి రైతుకు న్యాయం చేయడం జరుగుతుంది అని అన్నారు.

భూముల సమస్య సులభంగా పరిష్కారం కోసం మార్పులు చేర్పులు (వికేంద్రీకరణ ) చేయడం జరుగుతుందన్నారు.గత ధరణి పోర్టల్ లలో రెవెన్యూ అధికారులకు ఏమాత్రం అధికారం అవకాశం లేకుండా ఉండేదని తెలిపారు. నూతన చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో గ్రామసభలు నిర్వహించి రైతుల నుండి తమ సమస్యల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు.భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించుకోవడం కోసం సన్నాహాలు చేస్తుందన్నారు.తద్వారా క్షేత్రస్థాయిలో నూతన రికార్డుల నిర్వహణకు సులభతరంగా ఉంటుందని సూచించారు.అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ గత ధరణి సమయాలలో రైతులు చిన్న చిన్న భూ విషయాలకు చాలా ఇబ్బందులు పడేవారని అట్టి సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తెస్తే వారు ఏం చేయలేని పరిస్థితిలో ఉండేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం 2025, ద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన సేవలు అందిస్తామన్నారు.రెవెన్యూ సదస్సుకు హాజరైన కొంతమంది రైతులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చి రానున్న గ్రామసభల ద్వారా తమ సమస్యలను



లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా తెలిపారు.సదస్సుకు హాజరైన రైతులు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025 మంచి నిర్ణయం అని రైతులు కొనియాడారు.ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాసులు తహసీల్దార్ మంగా,ఎంపిడిఓ జగదీష్, డి టి బాలరాజు,పి ఎ సి ఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ బాబు నాయక్, స్థానిక డిప్యూటీ తాసిల్దారులు,రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విటమిన్ ఏ ద్రవం వాడటం వలన ఉపయోగాలు






బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 23

విటమిన్ ఏ ద్రవం వాడటం వలన ఉపయోగాలు గురించి విటమిన్ ఎజన్సీ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి గ్రేడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత డాక్టర్ శేషాద్రి పాల్గొని విటమిన్ ఏ ద్రవము ఎలా వాడాలని ఎవరికీ ఇవ్వాలని విటమిన్ ఏ ద్రవం వాడటం వలన కలుగు ఉపయోగాలు గురించి సంస్థ సిబ్బందికి అంగన్వాడీ సిబ్బందికి పిల్లల తల్లులకు అవగహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ శేషాద్రి మాట్లాడుతూ 1 సంవత్సరం నుండి 5 సంవత్సరాల పిల్లలకు చేతులు శుభ్రం చేసుకొని బిడ్డను తాకకుండా ఏ విటమిన్ ద్రవం కట్ చేసి నోటిలో వేయవలెను అలాగే ఏ విటమిన్ ద్రవం వాడటం వలన పిల్లలకు కంటి చూపు బాగా కనబడుతుందని పిల్లలకు బలం ఆరోగ్యం గా ఉంటారని తెలియజేసి బంగారుపాళ్యం 1 అంగన్వాడీ సెంటర్ నందు పిల్లలకు తల్లులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో విటమిన్ ఎంజల్స్ ఏపీ కోర్డినేటర్ రోసిలైన్ జోసెఫ్, గ్రేడ్స్ సిబ్బంది అరిఫా,శారద, దొరబాబు,అశాకార్యకర్త మీనా,అంగన్వాడీ టీచర్ భారతి పాల్గొన్నారు

# మెరిసిన తార..

## గుండాలమ్మపాలెం గ్రామానికి మెరుపు లాంటి గర్వకారణం..

### నిద్రాణమైన గ్రామాల చరిత్రలో ఓ కొత్త అధ్యాయం రాసిన బాలిక..

కోవూరు, స్వర్ణ సాగరం,ఏప్రిల్ 23 :



కొడవలూరు మండలం గుండాలమ్మపాలెం గ్రామానికి చెందిన పల్లం రెడ్డి ఇందుప్రియ రెడ్డి అద్భుత విజయం తో అందరి హృదయాలను గెలుచుకుంది. చిన్న వయసులోనే బాలిక రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది.

రాష్ట్ర వ్యాప్తంగా నాలుగో ర్యాంకు.. కోవూరు రత్నం స్కూల్‌లో విద్యాభ్యాసం చేసిన ఇందుప్రియ, బుధవారం విడుదలైన ఏపీ పదో తరగతి పరిక్ష ఫలితాల్లో కోవూరు నియోజకవర్గంలో మొదటి స్థానం, జిల్లాలో రెండవ ర్యాంకు, రాష్ట్రవ్యాప్తంగా నాల్గవ ర్యాంకు సాధించింది. 600లో 597 మార్కులతో ఆమె చేసిన ప్రదర్శన అసాధారణం. ఈ విజయానికి కారణం ఆమెకు ఉన్న పట్టుదల, ఆత్మవిశ్వాసం, మరియు అంకితభావం.

తల్లిదండ్రుల కృషి... తల్లిదండ్రులు పల్లం రెడ్డి సురేష్ రెడ్డి, శ్రీలక్ష్మి తమ కుమార్తె విజయాన్ని సాధించాలని ప్రోత్సహించారు. చిన్నప్పటి నుంచే విద్య పట్ల ప్రగాఢ ఆసక్తి చూపిన ఇందుప్రియ, ప్రతి అంశాన్ని నేర్చుకునే తపనతో ముందుకెళ్లింది.

అద్భుతమైన మార్కులు సాధించడంతో రత్నం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

ఐఐటి నే లక్ష్యం..భవిష్యత్తులో దేశంలోని ప్రఖ్యాత ఐఐటీలో చేరి ఉన్నత విద్యను అభ్యసించాలనే ధ్యేయం ఆమెది...

# ముస్కరుల దాడికి నిరసనగా ఉమ్మడి పార్టీ నేతలు క్యాండిల్ ర్యాలీ



### క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి

స్వర్ణ సాగరం కె వి బి పురం:

జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం వద్ద అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి పిరికి పంద చర్యగా ఉమ్మడి పార్టీ నేతలు తెలిపారు. బుధవారం కే వి బి పురం మండల కేంద్రం లో సాయిబాబా గుడి వద్ద నుంచి పెట్రోల్ బంక్ వరకు మెయిన్ రహదారిపై క్యాండిల్ చేత పట్టుకుని ఉమ్మడి పార్టీ నేతలు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సత్యవేడు ఇంచార్జ్ లావణ్య కుమార్ మరియు తెలుగుదేశం పార్టీ టి ఎన్ టి యు సి తిరుపతిజిల్లా అధ్యక్షులు జయరామిరెడ్డి తిరుపతి జనసేన జిల్లా కార్యదర్శి హేమ కుమార్ జనసేన మండల అధ్యక్షులు విథామస్ పార్లమెంటు యువత అధికార ప్రతినిధి సురేష్ రెడ్డి మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బాబు యాదవ్ లు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో మళ్లీ అలజడైన సృష్టించి తద్వారా దేశ సమైక్యతను దెబ్బతీయాలని ఉద్దేశంతోనే తీవ్రవాదులు ఈ పాపానికి ఒడిగట్టారని తెలిపారు. ముస్కరుల దాడికి ప్రభుత్వం దీటుగా సమాధానం చెప్పాలని తెలిపారు. రాజకీయాలకు కులాలకు మతాలకు అతీతంగా దాడులను ఖండిస్తూ అందరూ సమిష్టిగా పోరాడవలసిన సమయం ఆసన్నమైందని తెలిపారు. బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు ఈ సందర్భంగా మృతి చెందిన కుటుంబాలకు ఉమ్మడి పార్టీ నేతలు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు అలాగే గాయపడ్డ బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ర్యాలీలో రాయిపేడు సర్పంచి బాలాజీ టిడిపి నేతలు చేంగా రెడ్డి పరంధామ రెడ్డి శివరావు వెంకటేష్ జనసేన మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఫార్విన్ భాషా,యూత్ అధ్యక్షులు బాలాజీ,మునేంద్ర సంయుక్త కార్యదర్శి లు కిరణ్,సింసన్,కిరణ్ లతో పాటు ఉమ్మడి పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఓం నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రభంజనం..

ఏర్పేడు స్వర్ణ సాగరం:-




ఓం నారాయణ పాఠశాలలో 2024- 25 విద్యా సంవత్సరం నందు ప్రభుత్వం నిర్వహించిన ఎస్ ఎస్ సి పరీక్షలలో ఆనంగి. భరత్ కుమార్ 568 మార్కులతో ఘన విజయం సాధించాడు. అదేవిధంగా పాఠశాల లో పరీక్ష హాజరైన అందరు విద్యార్థులు పాసై పాఠశాలకు 100% పాస్ పర్సంటేజ్ మన పాఠశాల సాధించగలిగింది. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం చింత మోహన్ అభినందనలు తెలియజేయడం జరిగింది

# భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు

### డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్

స్వర్ణసారం డోర్నకల్ ఏప్రిల్ 23




నేడు నిర్వహించబోయే భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ కోరారు. డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామంలోని ఎక్స్ రోడ్డు వద్ద విజయ గార్డెన్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం యొక్క అమలు అవగాహన కార్యక్రమానికి హాజరవుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి రెవెన్యూ శాఖ మంత్రి ??పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామ రెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, ఈ కార్యక్రమానికి హాజరు అవుతున్నారని తెలిపారు. కావున మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు, గ్రామ పార్టీ అధ్యక్షులకు మండల ముఖ్య నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు అందరూ సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని కోరారు.

# ఉగ్రదాడి.. పిరికిపందెల చర్య

### - పహల్గామ్ ఘటనపై వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి అనంద రంగా రెడ్డి

మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 23 :



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అనంద రంగా రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఇది పిరికిపందెల చర్యగా అభివర్ణించారు. దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి క్షమించరాని క్రూరమైన చర్య అని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిని క్షమించరాదని, వారికి తగిన విధంగా బుద్ధి చెప్పాలన్నారు. పహల్గామ్‌లో ఉగ్రదాడి యావత్ దేశాన్ని కలిచివేసిందన్నారు. పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడి అమాయకుల ప్రాణాలను బలిగొందని, బాధితుల దృశ్యాలు ఎంతగానో కలిచివేస్తున్నాయని ఆవేదన చెందారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులు తప్పకుండా భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. ఇటువంటి సమయంలోనే మనమంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బాధిత కుటుంబాలకు అందరూ అండగా నిలుద్దామని, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిద్దామని పేర్కొన్నారు.

# ముస్కరుల దాడికి నిరసనగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు క్యాండిల్ ర్యాలీ

## పాల్గొన్న మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప



మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 23:

నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం వద్ద అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి పిరికి పంద చర్యగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు తెలిపారు. బుధవారం హిందూపురం పట్టణంలో మెయిన్ రహదారిపై క్యాండిల్ చేత పట్టుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ వారి ఆధ్వర్యంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో మళ్లీ అలజడిని సృష్టించి తద్వారా దేశ సమైక్యతను దెబ్బతీయాలని ఉద్దేశంతోనే తీవ్రవాదులు ఈ పాపానికి ఒడిగట్టారని తెలిపారు. ముస్కరుల దాడికి ప్రభుత్వం దీటుగా సమాధానం చెప్పాలని తెలిపారు. రాజకీయాలకు కులాలకు మతాలకు అతీతంగా దాడులను ఖండిస్తూ అందరూ సమిష్టిగా పోరాడవలసిన సమయం ఆసన్నమైందని తెలిపారు. బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు ఉషమ్మ, హిందూపురం సమన్వయకర్త దీపిక మాట్లాడుతూ కాశ్మీర్ లోని అందాల ప్రదేశాలను చూడడానికి వచ్చిన అమాయక ప్రజల పై ఉగ్రవాదులు దాడి చేయడం చాలా దారుణం అని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ దాడి చేసిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని, ఈ దాడిలో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని అన్నారు..ఈ సందర్భంగా మృతి చెందిన కుటుంబాలకు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అలాగే గాయపడ్డ బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగా చైర్మన్ రంగే గౌడ్, బీసీ సెల్ సత్యనారాయణ,జిల్లా ఎస్సీ విభాగ అధ్యక్షులు జి నరసింహమూర్తి,మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజు, కౌన్సిలర్ శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థినికి చిరు సత్కారం





రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల ఫస్ట్ గా నిలిచిన డా బషీర్స్ తపస్య స్కూల్ లోని డీ.వర్షిణి నీ తపస్య స్కూల్ యాజమాన్యాన్ని ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు సత్కరించారు. 10 వ తరగతి పరీక్షల్లో డా బషీర్స్ తపస్య స్కూల్ లోని డీ.వర్షిణి 595 మార్కులు సాధించి తపస్య పాఠశాలను ప్రథమ స్థానంలో నిలిపింది. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు పాఠశాల అధినేత విక్రమ్ శాలీ, డైరెక్టర్ అనూష ఆధ్వర్యంలో విద్యార్థిని ని శాలువా తో సన్మానించి శ్రీవారి ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ స్థాపించిన రెండో సంవత్సరంలోని మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవటం అభినందనీయమన్నారు. చదువులోనే కాక క్రీడలలో సైతం రేణిగుంట పట్టణాన్ని జాతీయస్థాయిలో నిలిపిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఇదే విధంగా మునుముందు కూడా పాఠశాల అన్ని రంగాల్లో జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించాలని కోరారు.

# వార్డ్ మెంబర్ నరసింహప్పను పరామర్శించిన మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప



మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

గౌడనహళ్లి ఎస్సీ కాలనీకి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాల్గవ వార్డు మెంబర్ నరసింహప్ప గత రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు కిందపడి చెయ్యి విరగడం వలన మరుగైన చికిత్స కోసం హిందూపురం పట్టణంలో ఉన్న రాఘవేంద్ర ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప రాఘవేంద్ర ఆసుపత్రికి వెళ్లి నరసింహప్పను పరామర్శించి వైద్యులను సంప్రదించి కావాల్సిన చికిత్సను అందవలసిందిగా కోరడమైనది. అదే విధంగా నరసింహాప్ప త్వరగా కోలుకోని ఇంటికి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగా చైర్మన్ రంగే గౌడ్,బీసీ సెల్ సత్యనారాయణ, జిల్లా ఎస్సీ విభాగ అధ్యక్షులు జి నరసింహమూర్తి, మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజు ,కౌన్సిలర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాస్ కాపీయింగ్ లో.. ఉపాధ్యాయులు ఫెయిల్...?

## -ఫలితాలు తారుమారు-

## ఉపాధ్యాయులు బేజారు

## -తల్లిదండ్రుల ఆవేదన









శ్రీరంగరాజపురం: స్వర్ణ సాగరం: ఏప్రిల్ ( 23)

శ్రీరంగరాజపురం మండలంలో పదవ తరగతి ఫలితాలు తారుమారు కావడంతో ఉపాధ్యాయులు తీవ్ర నిరాశలో కూరుకు పోయారు. వచ్చిన ఫలితాలపై కుంటి సాకులు అంట కట్టించడమే కాకుండా, తీరా దీనంతటికీ కారణ%శీ% తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పటం సిగ్గుచేటుగా ఉందని పలువురు యస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడు లేని విధంగా తల పండిన ఉపాధ్యాయులే.. బిక్క మొకాలేసుకొనేలా చేసింది ఈ ఫలితం. దీంతో ఉపాధ్యాయులు వివరణ ఇచ్చుకోక తప్పలేదు.ఈ ఫలితాలలో ఉపాధ్యాయులు... పాత్ర కీలకం. విద్యార్థి దశ నుంచి చదువును నూరిపోయడం జరుగుతుంది. తీరా ఈ ఫలితాలు చూశాక తల్లిదండ్రులు మావిద్యార్థులపై దృష్టి సారించడం ఉపాధ్యాయులు మరిచారని తల్లిదండ్రుల ఆవేదన, ఆక్రోసం వారి మోకాల్లో పెల్లి బికింది. ఉపాధ్యాయులు అంతా తానై నడిచి పరీక్ష దగ్గరికి వచ్చే సమయానికి ..మీకెందుకులే.. అంతా సవినయంగా జరిపించుకుంటామని... చెప్పి... పరీక్ష పూర్తయ్యె సమయానికి చేతులెత్తేయడం తప్ప... విద్యార్థి భవిష్యత్తుపై ఒకరు కనికరం చూపించడం మరిచారు. మంచి ఫలితం వస్తుందలే .. అంటూ లెక్కలేసుకుని మరీ తల్లిదండ్రులకు ధైర్యం నూరి పోసారు .ఆపై విద్యార్థులకు మాస్ కాపీయింగ్ జరిపిస్తామని భరోసా కల్పించారు. తీరా ఈ ఫలితాలతో రుజువైంది మాత్రం కష్టం. కష్టపడ్డోడికి మంచి ఫలితం వస్తుందని ఈ ఫలితాలు నిదర్శనం గా నిలిచిందన్నారు.

కష్టాన్ని నమ్ముకుంటే ఎన్నటికీ చెడిపోమని.. ప్రతి తల్లిదండ్రులు గుర్తుతెరిగామని.. పలువురు తల్లిదండ్రుల ఆవేదన చెందారు. అదే మాస్ కాపీయింగ్ ను నమ్ముకుంటే ఇలాంటి ఫలితాలు పునరావృత్తమవుతుందిని, తీరా మాస్ కాపీయింగ్ చేయించడంలో.. దిట్టైనా ఉపాధ్యాయులు.. పరీక్ష కేంద్రాలలో తమ హవాను కొనసాగించలేక చతికెల పడిపోవడం... విఫలమవడం రెండు జరిగిందన్నారు. మండలంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా దాదాపు 30 శాతం మాత్రం విద్యార్థులు పాస్ కావడంతో దీనిపై ఉపాధ్యాయులు ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందిని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. లక్షల్లో జీతాలు .. తీసుకుని.. బోధన అభ్యసించడంలో మాత్రం పసలేదని , మాల్ ప్రాక్టీస్ ని ప్రోత్సహించడం సిగ్గుచేటు అన్నారు. జిల్లా ఉన్నతాధికాలు ఇచ్చే ఆదేశాలతో, జిల్లా విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా పరీక్షలు నిర్వహించిన నేపథ్యంలో... తీరా ఉపాధ్యాయుల పనితీరు బుధవారం తేటతెల్లమైందని, విద్యార్థుల తల్లిదండ్రులు చాలా చాలా నిరాశతో ఆవేదనను వెళ్లగక్కారు. ఎన్నడూ జ్ఞానాన్ని నమ్ముకోవాలె. .. కానీ.

అడ్డదారిలో వచ్చే మాల్ ప్రాక్టీస్ని నమ్ముకుంటే ఇలాంటి ఫలితాలు రావడం పరిపాట అయిపోతుంది.

### శ్రీరంగ రాజపురం లో 30 శాతం పాస్

శ్రీరంగరాజపురం లో మొత్తం ఆరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలు ఉంటే, నాలుగు ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. మొత్తం 254 మంది పరీక్ష రాయిగా, అందులో 87 మంది ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాశాఖ అధికారులు వీరిలో బాలికలు 54 మంది, బాలుర్లు 30 మంది ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు.జిల్లా పరిషత్ పాఠశాల ఎస్ఆర్ పురంకు చెందిన విష్ణు581 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచాడు. కొత్తపల్లి మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి. నవ్య శ్రీ 576 మార్కులు రెండవ స్థానంలో నిలిచింది. కొత్తపల్లి మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి హరి శంకర్ నాయుడు సన్నాఫ్ జి భాస్కర్ 569 మార్కులతో మూడవ స్థానంలో నిలిచింది. కాగా మండలంలో శ్రీరంగరాజ జిల్లఎక్కువ మంది విద్యార్థులు మ్యాథ్స్ లో తప్పినట్లు సమాచారం. ఈ విషయంపై విద్యాశాఖ ఉపాధ్యాయులు మండల స్థాయి అధికారులు అంతర్మం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# కోవూరు మండలం ప్రథమస్థానంలో పాటూరు హైస్కూల్..



## పదోతరగతిలో 100శాతం ఉత్తీర్ణత

## విద్యార్థుల సంబరాలు....గ్రామస్థుల అభినందనలు..

## హ్యాట్రిక్ విజయాలు..

## ప్రధానోపాధ్యాయులు గణపర్తి వెంకటేశ్వర్లునాయుడు ప్రత్యేకశ్రద్ధ..

కోవూరు, స్వర్ణసాగరం, ఏప్రియల్ 23:

కోవూరు మండలంలోని పాటూరు జడ్పీ ఉన్నత పాఠశాల కోవూరు మండలంలోనే ఉత్తీర్ణతా శాతంలో ప్రథమస్థానంసాధించింది. ఆంగ్లమాధ్యమంలో 100శాతం ఉత్తీర్ణతను సాధించింది. రెండు మీడియంల ఉత్తీర్ణతలో సైతం మండలంలో అత్యధికంగా 81 శాతం

సాధించింది. వరుసగా మూడోసారి మండలంలోనే ప్రథమస్థానం సాధించి హ్యాట్రిక్ కొట్టింది. అత్యధిక మార్కులు జితేంద్ర(503) మార్కులు సాధించాడు.ఈ విద్యార్థిని హెచ్ఎం గణపర్తి వెంకటేశ్వర్లునాయుడు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఉత్తమ ఉత్తీర్ణతను సాధించి హ్యాట్రిక్ కొట్టడంలోఉత్తమంగా పనిచేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను గ్రామస్థులు అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ సయ్యద్ జుల్ఫికర్ ఆలీఅహమద్, పాలోజి వెంకటరమణ, మారెళ్ల చంద్రమోహన్, పర్వత రెడ్డి జనార్ధన్ రెడ్డి, కోవూరు కాలేబు, భీమతాటి వెంకటరమణయ్య, వల్లీబాషా, శేషయ్య,మెట్టుకూరు భాగ్యలక్ష్మీ, మన్ని ఉమామహేశ్వరి, రవిశంకర్, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, సంక్షేమాధికారి నాగరాజు, జూనియర్ అసిస్టెంటు శీనమ్మ,సీఆర్ఎంటీ శ్రీనివాసులు, అటెండర్ భూదేవమ్మ, తదితరులు పాల్గొన్నారు. మండలంలో ఉత్తమ ఉతీర్ణతను వరుసగా మూడుసార్లు సాధించిన పాఠశాలగా పాటూరు హైస్కూల్ రికార్డుల కెక్కింది. ఆంగ్లమాధ్యమంలో సైతం 100శాతం ఉత్తీర్ణతను సాధించింది.

# ఆర్డిటి సెట్టుకు దరఖాస్తు చేసుకోండి

మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 23

ఆర్డిటి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఏడాది కూడా ఆర్ డి టి సంస్థ పదవ తరగతిలో 500 పైబడి మార్కులు వచ్చినటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఆర్ డి టి సెట్ ఎగ్జామినేషన్ జరిపే విధంగా సంస్థ నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు.ఈ ఆర్డిటి సెట్ ఎగ్జామినేషన్ లో క్వాలిఫై అయిన విద్యార్థిని విద్యార్థుల ఫ్యామిలీ సర్వే తర్వాత ఎంపిక చేయడం జరుగుతుంది. ఆరు సంవత్సరాల పాటు కార్పొరేట్ కాలేజీలో విద్య కొనసాగించేందుకు ఆర్ డి టి సంస్థ అవకాశం కల్పిస్తుంది.ఈ ఆరు సంవత్సరాల కాలంలో కార్పొరేట్ రెసిడెన్షియల్ కళాశాలలో చదువుకోవడానికి అవకాశం కల్పిస్తుంది.రేపు ఉదయం 10:00 నుంచి అప్లికేషన్స్ మడకశిర రీజనల్ ఆఫీసు ఆర్.అనంతపురం దగ్గర ఉన్నటువంటి ఆఫీస్ నందు ఉచితంగా ఇవ్వబడతాయి. పిల్లలు వచ్చేటప్పుడు తప్పకుండా ఆధార్ కార్డు, బియ్యం కార్డు,,టెన్త్ క్లాస్ మార్క్స్ లిస్ట్, రెండు ఫోటోలు అలాగే మీ పేరెంట్ అమ్మని కానీ నాన్నను కానీ తీసుకొని ఆఫీసు నందు వచ్చి మీ అప్లికేషన్ పూర్తిచేసి వారికి ఆర్డిటి హాల్ టికెట్ కూడా ఇవ్వడం జరుగుతుంది. వీరికి హిందూపురంలో మే నెల11వ తేదీ ఆర్డిటి సెట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరుకుంటున్నాము...

# బీజేవైఎం కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దగ్ధం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23

బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేవైఎం కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో నిజాం సాగర్ చౌరస్తా లో ఉగ్రవాదుల దిష్టి బొమ్మ ను దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ నిన్న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పాల్గహం లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ఉగ్రవాదులు యాత్రికుల పై దాడి చేసేటప్పుడు వారిని హిందువులుగా గుర్తించి హిందువులను మాత్రమే దాడి చేసి చంపి, ప్రధానికి హెచ్చరికలు జారీ చేస్తున్నట్టు చెప్పడాన్ని ప్రతి హిందువు అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రాంతాల పేరిట, కులాల పేరిట, భాషల పేరిట హిందువుల విడి పోతే, ఉగ్రవాదులు మాత్రం ఏ ప్రాంతం, ఏ భాష, ఏ కులము అని చూడకుండా కేవలం హిందువులు అయితే చాలు వారిని చంపేశారని ఇకపై అయినా హిందువులు ఐక్యంగా ఉండాలని సూచించారు.ఉగ్ర దాడి నీ ఉపేక్షించేది లేదని సాధ్యమైనంత తొందరలోనే నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇంతకు రెట్టింపు ప్రతీకార దాడులు జరుపుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులు, నక్సలైట్ల ను అణిచివేయటానికి పక్కా ప్రణాళిక తో ముందుకు పోతుందని, కాంగ్రెస్ మరియు కొన్ని ప్రాంతీయ పార్టీల ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అయినప్పటికీ త్వరలోనే భారత దేశంలో ఉగ్రవాదులను తుదముట్టిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, నరేందర్, సంతోష్ రెడ్డి, సురేష్, ప్రవీణ్, మహేష్, రాజేష్, భూమేష్, రాజ గోపాల్, బాలమని, గుణేందర్, లక్ష్మిపతి, రవీందర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభా విద్యాలయ విద్యార్థులు ప్రభంజనం



తిరుపతి, ఏప్రిల్ 23,

10వ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభా విద్యాలయ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు తో ప్రభంజనం సృష్టించారని స్కూల్ ప్రిన్సిపాల్ బొమ్మి మిల్టన్ తెలిపారు.స్థానిక భవాని నగర్ లో ఉన్న స్కూలు వద్ద బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షా ఫలితాలలో తమ విద్యార్థి ఎం.విష్ణు ప్రియ 581 మార్కులుతో స్కూల్ టాపర్ గా నిలిచిందని, వై. నిహాంత్ 577,ఎస్.రెడ్డి గాయత్రీ 576 మార్కులతో స్కూల్ టాపర్లు గా నిలిచారన్నారు.43 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైతే 100% ఉత్తీర్ణత సాధించారని, 21 మంది విద్యార్థులు 500 మార్కులు సాధించారన్నారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.ఈ ఫలితాలకు సహకరించిన ఉపాధ్యాయులుకు,తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



# హాట్ సమ్మర్‌లో ఎద అందాలతో చెమటలు పట్టిస్తున్న నేహా శెట్టి



# 'కల్కి 2' రిలీజ్ ఎప్పుడు? నాగ్ అశ్విన్ ఫన్నీ రిప్లై

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'కల్కి 2898 ఏడీ' గతేడాది విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల సునామీ సృష్టించింది. దీంతో దీని సీక్వెల్ కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న నాగ్ అశ్విన్ 'కల్కి 2' రిలీజ్‌పై ఫన్నీ రిప్లై ఇచ్చారు. 'కల్కి 2' ఎప్పుడు రిలీజ్ చేస్తారని అడగ్గా.. "కల్కి'ని 3, 4 గ్రహాలు ఒకే వరుసలో ఉన్నప్పుడు విడుదల చేశాను. దాని సీక్వెల్‌ను 7, 8 గ్రహాలు ఒకే వరుసలోకి వచ్చినప్పుడు రిలీజ్ చేస్తా. వేచి ఉండండి' అని ఫన్నీగా స్పందించారు. ప్రస్తుతం ఆయన రిప్లై వైరల్‌గా మారింది. ఇక ఇటీవల కూడా ఆయన 'కల్కి 2'పై స్పందించారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉన్నట్లు చెప్పారు. పార్ట్ 2లో ప్రభాస్ ఎక్కువసేపు స్క్రీన్‌పై కనిపిస్తారని.. ముఖ్యంగా భైరవ, కర్ణ యాంగిల్‌లోనే కథ సాగుందని తెలిపారు. రెండో భాగంలో వీరిద్దరి పాత్రలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందన్నారు. వైజయంతి మూవీస్ పతాకంపై అశ్వనీదత్ 'కల్కి 2898 ఏడీ' చిత్రాన్ని నిర్మించారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఆడియన్స్‌ను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లింది. ఇందులో అగ్ర నటులు అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, కమల్ హాసన్.. సుప్రీం యాస్కిన్‌గా ఆకట్టుకున్నారు. విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్ అతిథి పాత్రలతో అలరించారు.

## కోర్ట్, కమిటీ కుర్రాళ్లు మాదిరే 'చౌర్య పాఠం' సక్సెస్ అవుతుంది: హీరో ఇంద్ర రామ్

కోర్ట్, కమిటీ కుర్రాళ్లు సినిమాలు కూడా కొత్త వారితో తీసినవే. అవి మంచి విజయాల్ని సాధించాయి. అలాగే మా 'చౌర్య పాఠం' సినిమా కూడా సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉంది. సెన్సార్ సభ్యులు సినిమాని అప్రిషియేట్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది' అన్నారు యంగ్ హీరో ఇంద్ర రామ్. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'చౌర్య పాఠం'. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు ఈ చిత్రంతో ప్రొడక్షన్స్‌లోకి అడుగుపెడుతున్నారు.కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. ఏప్రిల్ 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా హీరో ఇంద్ర రామ్ మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు.. మాది విజయవాడ. అక్కడే చదువుకున్నాను. ఢిల్లీ యూనివర్శిటీ ఇంజనీరింగ్ చేశాను. చదువుతో పాటు జిమ్నాస్టిక్స్ డ్యాన్స్ నేర్చుకున్నాను. సినిమాలు అంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. ఆ ఇంట్రస్ట్ ఇటు వైపు తీసుకొస్తుందని భావిస్తున్నాను. నక్కిన గారు ఈ ప్రొడక్షన్ హౌస్ పెడుతున్నారని తెలిసి ఆయన్ని కలిశాను. అలా ఈ జర్నీ మొదలైయింది. ఈ సినిమాలో కథే మెయిన్ హీరో. ఈ సినిమాని హానెస్ట్ గా చేశాం. నక్కిన త్రినాథ్ గారు చాలా పాషన్ తో ఈ సినిమాని నిర్మించారు. ఈ సినిమా ప్రమోషన్స్ లో కూడా ఆయన యాక్టివ్ గా ఉంటున్నారు. ఇది రెగ్యులర్ ఫిల్మ్ కాదు. కథా రచయిత కార్తిక్ వాళ్ళ ఫాదర్ ఐజి గా పని చేశారు. ఇలాంటి కేసుని ఆయన టేకాఫ్ చేశారు. ఒక వీధిలో బ్యాంక్ ఉంటే మరో వీధిలో రూమ్ ని తీసుకొని అక్కడ నుంచి టన్నల్ తవ్వి బ్యాంక్ లోకి చొరబడ్డ సంఘటన జరిగింది. దానికి ఫిక్షన్ జోడించి ఈ సినిమాని చేయడం జరిగింది. ఈ సినిమా కోసం చాలా హెూం వర్క్ చేశాం. ఇలాంటి సినిమా చేయడానికి ఎలాంటి రిఫరెన్స్ ఉండదు. ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర ఈ సినిమాలో టన్నల్స్ క్రియేట్ చేయడానికి చాలా కేర్ తీసుకున్నారు. ఇదొక డిఫరెంట్ వరల్డ్. చాలా కష్టపడ్డాం. అది స్క్రీన్ పై కనిపిస్తుంది. ఇందులో ఒక ఫిక్షనల్ విలేజ్ ని క్రియేట్ చేయడం జరిగింది. ఈ సినిమాకి విజయ సేతుపతి గారు, నాగచైతన్య గారు, వరుణ్ తేజ్ అన్న అందరూ సపోర్ట్ చేశారు. అలాగే సజ్జనార్ గారి ఇంటర్వ్యూ కూడా చాలా హెల్ప్ అయ్యింది. నాకు రామ్ గోపాల్ వర్మ గారు ఇష్టం. సినిమా అవకాశం కోసం ఆయన దగ్గరికి వెళ్లాను. వంగవీటి సినిమా సమయంలో ఓ క్యారెక్టర్ ఇచ్చారు. అలాగే దర్శకుడు అజయ్ భూపతితో నాకు జర్నీ వుంది. ఆర్ఎక్స్ 100 నేను చేయల్సిన సినిమా. కానీ కొన్ని కారణాల వలన కుదరలేదు. కార్తికేయ అద్భుతంగా చేశాడు.



## పహల్గాంలోనే నా పుట్టినరోజు సెలబ్రేట్ చేసుకున్నా



జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో పర్యటకులపై జరిగిన భీకర ఉగ్రదాడిలో 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. పహల్గాంలో మంగళవారం ప్రకృతి అందాలను చూస్తోన్న పర్యటకులపై ఉగ్రవాదులు ఒక్కసారిగా దాడికి తెగబడ్డారు. ఈ దాడిని సినీ సెలబ్రిటీలు ఖండిస్తున్నారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన ఆ ప్రాంతంతో తన అనుబంధాన్ని హీరో విజయ్ దేవరకొండ తాజాగా గుర్తుచేసుకున్నారు. ఈ దాడి ఘటన తన మనసును కలిచివేస్తోందంటూ పోస్ట్ పెట్టారు. "రెండేళ్ల క్రితమే నా పుట్టినరోజును పహల్గాంలో సెలబ్రేట్ చేసుకున్నాను. ఓ సినిమా షూటింగ్‌లో భాగంగా అక్కడికి వెళ్లిన నేను.. కశ్మీర్‌లోని అందమైన ప్రాంతంలో అక్కడి ప్రజల స్వచ్ఛమైన నవ్వుల మధ్య నా పుట్టినరోజు చేసుకున్నాను. స్థానికంగా ఉండే కశ్మీరీ స్నేహితులు నన్ను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారు. నిన్న ఆ ప్రాంతంలో జరిగినది విని నా హృదయం పగిలిపోయింది. ఉగ్రవాదులు సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు జరపడం సిగ్గుచేటు. ఇలాంటి పిరికి వాళ్లను త్వరలోనే అంతమొందిస్తారని ఆశిస్తున్నా. భారతదేశం ఉగ్రవాదానికి ఎప్పటికీ తలవంచదు. బాధిత కుటుంబాలకు మేం అండగా నిలుస్తాం" అని విజయ్ దేవరకొండ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. పహల్గాంలో మంగళవారం జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెడుతున్నారు. ఇది క్షమించరాని క్రూరమైన చర్య అని చిరంజీవి అన్నారు. బాధితులను చూస్తుంటే తన హృదయం బరువెక్కుతోందని ఎన్టీఆర్ తెలిపారు. ఇలాంటి అనాగరిక చర్యల వల్ల వచ్చే కోపాన్ని అణచివేయలేకపోతున్నానంటూ జాన్వీకపూర్ ఆవేదన వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు తన సానుభూతి తెలియజేస్తూ అల్లు అర్జున్ పోస్ట్ పెట్టారు.

## ఓటీటీలోకి వచ్చిన మరో సూపర్‌హిట్ హారర్ థ్రిల్లర్ 'మసూద'



టాలీవుడ్ యువ నటులు సంగీత, తిరువీర్, కావ్య కళ్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో నటించిన సూపర్ హిట్ చిత్రం మసూద. హారర్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రాన్ని స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్కా నిర్మించగా.. సాయి కిరణ్ దర్శకత్వం వహించాడు. నవంబర్ 18 2022న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్‌హిట్‌ను అందుకుంది. అయితే ఈ సినిమా ప్రస్తుతం తెలుగు ఓటీటీ వేదిక ఆహాలో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తెలుగులో మాత్రమే ఈ సినిమా అందుబాటులో ఉండడంతో వేరే భాష ప్రేక్షకులకు రీచ్ కాలేకపోయింది. అయితే ఈ మూవీ వచ్చిన దాదాపు 3 ఏండ్ల తర్వాత మరో ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది ఈ చిత్రం. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియలో ఈ చిత్రం ప్రస్తుతం తెలుగుతో పాటు ఇతర భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. నీలం (సంగీత) ఒక ప్రైవేట్ స్కూల్ టీచర్‌గా పనిచేస్తూ, భర్త అబ్దుల్ (సత్య ప్రకాశ్) నుంచి విడిపోయి, తన కూతురు నాజియా (బాంధవి శ్రీధర్)తో కలిసి ఒక అపార్ట్‌మెంట్‌లో అద్దెకు ఉంటుంది. అదే అపార్ట్‌మెంట్‌లో నివసించే గోపీ (తిరువీర్) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. అతను తన సహెూద్యోగి మినీ (కావ్యా కళ్యాణ్ రామ్)ను ప్రేమిస్తాడు, కానీ ఆ విషయాన్ని ఆమెతో చెప్పడానికి భయపడతాడు. ఒకే అపార్ట్‌మెంట్‌లో ఉండడం వల్ల గోపీ, నీలం కుటుంబంతో సన్నిహితంగా మెలుగుతాడు. అప్పుడప్పుడు నీలం, నాజియాతో కలిసి గోపీ బయటకు వెళ్తుంటాడు. ఒక రోజు నాజియా విచిత్రంగా ప్రవర్తించడం మొదలుపెడుతుంది. అర్ధరాత్రి వేళ ఏవో వింత మాటలు మాట్లాడుతుంది. కూతురి పరిస్థితిని చూసి భయపడిన నీలం, గోపీ సహాయం కోరుతుంది. నాజియా ప్రవర్తనను గమనించిన గోపీ, ఆమెకు దెయ్యం పట్టి ఉంటుందని అనుమానిస్తాడు. ఆమెను రక్షించడానికి వారు అనేక ప్రయత్నాలు చేస్తారు. చివరకు అల్లా ఉద్దీన్ (సత్యం రాజేశ్) సలహాతో పీర్ బాబా (శుభలేఖ సుధాకర్)ను సంప్రదిస్తారు. ఈ తర్వాత గోపీ, నీలంలకు ఎదురైన సవాళ్లు ఏమిటి? నాజియా శరీరంలోకి దెయ్యం ఎలా ప్రవేశించింది? మసూద ఎవరు, ఆమె నేపథ్యం ఏమిటి? మసూదను మీర్ చాచా ఎందుకు చంపాడు? నాజియాను కాపాడేందుకు గోపీ చేసిన సాహసం ఏమిటి? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే, థియేటర్‌లో 'మసూద' సినిమా చూడాల్సిందే.